నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
ఆదివారం 18 ఆగస్టు 2024


## స్వర్ణ భారత్ ట్రస్ట్ 23 వసంతాల వేడుకలో ఎంపి మాగుంట




ఒంగోలు, మేజర్‌న్యూస్: స్వర్ణ భారత్ ట్రస్ట్ 23 వసంతాల వేడుకలో సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. నెల్లూరు వెంకటాచలంలో జరిగిన ఈ వేడుకలో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, స్వర్ణ భారత్ ట్రస్ట్ స్ఫూర్తి ప్రధాత ముప్పవరపు వెంకయ్యనాయుడు, దేవాదాయ శాఖ మంత్రి అనం రాంనారాయణ రెడ్డి, పురపాలక శాఖ మంత్రి నారాయణ, నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పలువురు పాల్గొన్నారు.

# ప్రకాశం అభివృద్ధికి ప్రణాళికలు

### 2047 నాటికి వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యం
### కలెక్టర్ తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్‌గా ఉండాలన్నదే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమని, ఆ లక్ష్యసాధనలో భాగంగా రానున్న అయిదేళ్లలో ఏడాదికి 15 శాతం వృద్ధి సాధించే దిశగా జిల్లా ప్రణాళికను సిద్ధం చేయాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని కన్ఫరెన్స్ హాల్లో జిల్లా అధికారులతో వికసిత్ ఆంధ్రా-2047, జిల్లా యాక్షన్ ప్లాన్ 2024-29పై జిల్లా అధికారులతో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా 2047 నాటికి వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రానున్న 5 సంవత్సరాల కాలంలో ఏడాదికి 15 శాతం వృద్ధి సాధించే దిశగా జిల్లా ప్రణాళికను సిద్ధం చేయడంతో పాటు అందుకనుగుణంగా సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాల్సి ఉందన్నారు. నీతిఆయోగ్ సహాయ సహకారంతో నిర్ధేశిత లక్ష్యాలను నిర్ణయించుకొని అన్ని ప్రాథమిక రంగాల్లో అభివృద్ధికి 100 రోజులు, సంవత్సర ప్రణాళికలను తయారు చేయడమైనదని తెలిపారు. అదే విధంగా వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రానున్న అయిదేళ్ల కాలంలో ఏడాదికి 15 శాతం వృద్ధి సాధించే దిశగా లక్ష్యాలను ఏర్పరచుకొని గ్రామ స్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో జిడిపిని వృద్ధి చేసుకునేందుకు వ్యవసాయ, ఉద్యాన అనుబంధ, పారిశ్రామిక, ఆక్వా, తదితర రంగాల ద్వారా మెండుగా అవకాశాలున్నాయన్నారు. ఉద్యాన పంటల విస్తరణ దిశగా రైతులను ప్రోత్సహిస్తే మరింత జిడిపి వృద్ధి చెందుతుందని, అందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ, గిడ్డంగుల నిర్వహణ, పునరుత్పాదక ఇందన వనరులు, వాణిజ్య పరంగా పర్యాటకాభివృద్ధి, వంటి నేపథ్య రంగాల్లో మండలాల భౌగోళిక, ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా లక్ష్యాలను మండలాల వారీగా అధికారులు ప్రణాళికలు తయారు చేయాలని ఆదేశించారు. జిల్లాలో అక్షరాస్యత శాతం పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. తొలుత జిల్లా యాక్షన్ ప్లాన్ 2024-29 సంబంధించి తీసుకోవల్సిన అంశాలపై జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి వెంకటేశ్వర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా అధికారులకు వివరించారు. ఈ వర్క్‌షాప్‌లో జడ్పి సిఈఓ మాధురి, డి.ఆర్.డి.ఎ పిడి వసుంధర, పశు సంవర్ధక శాఖ జెడి డాక్టర్ బేబిరాణి, జిల్లా ఉపాధికల్పన అధికారి భరద్వాజ్, వ్యవసాయ శాఖ జెడి శ్రీనివాసరావు, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎస్ఈ మర్దన్ ఆలీ, సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మానాయక్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### జూనియర్ వైద్యుల నిరసనకు
# ఎమ్మెల్యే దామచర్ల మద్దతు

### జూనియర్ వైద్యురాలిపై అత్యాచారం దారుణం
### నిందితులను కఠినంగా శిక్షించాలి, బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి
### రిమ్స్ వద్ద జూనియర్ డాక్టర్ల నిరసన దీక్షలో ఎమ్మెల్యే జనార్ధన్






ఒంగోలు, మేజర్‌న్యూస్ : కోల్‌కత్తాలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన అత్యాచార ఘటన ఎంతో కలిచివేసిందని, వెంటనే నిందితులను కఠినంగా శిక్షించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ కోరారు. శనివవారం మధ్యాహ్నం ఒంగోలు నగరంలోని రిమ్స్ హాస్పిటల్ నందు జూడాలు చేస్తున్న సమ్మె దీక్షా శిబిరానికి చేరుకొని వైద్యుల సమ్మెకు దామచర్ల జనార్ధన్ మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ కోల్‌కతాలో డ్యూటీలో ఉన్న జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం, హత్య ఘటన యావత్తు దేశాన్ని కలిచివేసిందన్నారు. ఇలాంటి ఘటనలు జరగడం అత్యంత బాధాకరం అన్నారు. ఘనట జరిగి రోజులు గడుస్తున్నా కేసులో పురోగతి లేకపోవడం దారుణం అన్నారు. ఫాస్ట్ ట్రాక్ పద్దతిలో విచారణ జరిపి నిందితులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితురాలికి, ఆమె కుటుంబానికి న్యాయం జరగాలని దామచర్ల కోరారు. దామచర్ల వెంట పార్టీ నేతలు ఉన్నారు.

## దేశంలో ఆయుష్ వైద్యశాలల పెంపునకు చర్యలేవి: ఎంపి మాగుంట



ఒంగోలు, మేజర్‌న్యూస్ : దేశంలో ఆయుష్ వైద్యశాలల పెంపుకు తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో (ఆయుష్) ఆయుర్వేద, యోగా, నేచురోపతి, యునాని, సిద్ధ, హెూమియోపతి కింద నమోదుకాబడిన వైద్యులు, విధ్యా సంస్థలు, వైధ్యశాలలు, విద్య, వృత్తి ప్రోత్సాహానికి ఏర్పాటు చేసిన పథకాలు, నిధుల కేటాయింపు గురించి ఇటీవల ముగిసిన పార్లమెంటు సమావేశాల్లో మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర అయుష్ శాఖ మంత్రి ప్రతాప్‌రావు జాదవ్ సమాధానం చెప్పారు. ప్రజలు ఆయుష్ సూత్రాలు - అభ్యాసాలు కలిగి, ఆయుర్వేద, నేచురోపతి, యునాని, సిద్ధ, హెూమియోపతి మందుల, యోగా కార్యకలాపాలద్వారా వ్యాధి భారాన్ని తగ్గించుకొని స్వీయ రక్షణ పొందడమే ఆయుష్ వైద్యశాలల ప్రధాన లక్ష్యమని తెలిపారు. దేశంలో మొత్తంలో 01-04-2022 నాటికి 37,385 ఆయుష్ వైద్యశాలలో 7,30,317 డాక్టర్లు వున్నారని, 847 కాలేజీలు ఉన్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో 3 ఆయుర్వేద, 1 యునాని, 2 యోగా - నేచురోపతి, 7 హెూమియోపతి కాలేజీలు వున్నాయని తెలిపారు. 373 ఆయుర్వేద, 92 యునాని, 25 నేచురోపతి 245 హెూమియోపతి వైద్యశ్యాలలు ఉన్నాయని, 1,910 ఆయుర్వేద, 562 యునాని, 197 నేచురోపతి, 2,662 హెూమియోపతి డాక్టర్లు వున్నారని తెలిపారు. ప్రకాశం జిల్లాలో 21 ఆయుర్వేద, 4 యునాని, 3 నేచురోపతి, 13 హెూమియోపతి వైద్య శాలలు ఉన్నాయని తెలిపారు. ఆయుర్వేద పరిశోధన కార్యక్రమం కింద 2022-23లో 95 పట్టభద్రులకు రూ.47.50,000లు ఆయుర్వేద శిక్షణ పథకం కింద పరిశోధన పట్టభద్రులకు రూ.83,33,794లు ఉపకార వేతనాలు చెల్లించబడ్డాయని కేంద్రమంత్రి తెలియజేశారు.

# భావితరాలకు మంచి చేద్దాం

### వికసిత్ ఆంధ్ర-విజన్ బాపట్లపై ఒక్కరోజు కార్యశాలలో జెసి బి.సుబ్బారావు





బాపట్ల, మేజర్‌న్యూస్: విజన్ బాపట్లపై సమగ్ర ప్రణాళిక రూపొందించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ బి.సుబ్బారావు తెలిపారు. వికసిత్ ఆంధ్ర కార్యక్రమంపై అన్ని శాఖల జిల్లా అధికారులకు ఒకరోజు వర్క్‌షాప్ శనివారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. ప్రజల తలసరి ఆదాయం పెరిగేలా సహజ వనరుల సద్వినియోగంపై అధికారులు దృష్టి సారించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. అభివృద్ధి పెరుగుదల ఉండాలని, లక్ష్యాలను చేరుకునేలా ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. పెరుగుతున్న జనాభాకు తగినట్టుగా భవిష్యత్తులో ఉత్పత్తి రంగాల ఉత్పాదకత ఉండేలా చూడాలన్నారు. ఇందుకోసం విజన్ బాపట్ల ఉండాలని వివరించారు. భావితరాలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలనే లక్ష్యంతో అధికారులు పనిచేయాలని వారిలో ఆయన స్ఫూర్తి నింపారు. డెవలప్ ఇండియా మిషన్ లక్ష్యంతో కేంద్రంముందుకు వెళ్తుందన్నారు. జిడిపిలో భారత్ 3.9 ర్యాంక్‌తో ప్రపంచంలో ఐదవ స్థానంలో ఉందన్నారు. జిడిపిలో ఆంధ్రప్రదేశ్ 2.19 శాతం ఉందన్నారు. 2030 నాటికి సుస్థిరాభివృద్ధి, 2047నాటికి జిడిపి పెరుగుదలతో భారత మూడో స్థానానికి చేరడమే లక్ష్యమన్నారు. ఆహార కొరత ఏర్పడటంతో 1950లో ఆనాటి ప్రభుత్వం, అప్పటి అధికారులు కలిసి పంచవర్ష ప్రణాళికను

## ఐసిడిఎస్‌లో కొలువుకు ఇంటర్వ్యూ పూర్తి



బాపట్ల మేజర్‌న్యూస్: మహిళ శిశు సంక్షేమ శాఖలో ఉద్యోగాల భర్తీకి పారదర్శకంగా ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు తెలిపారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖలో ప్రత్యేక దత్తత ఏజెన్సీ కింద ఎనిమిది ఉద్యోగాలకు, వన్ స్టాప్ సెంటర్ (సఖి) కింద ఏడు ఉద్యోగాలకు శనివారం స్థానిక కలెక్టరేట్ లో ఇంటర్వ్యూలు జరిగాయి. జిల్లాస్థాయి ఎంపిక కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్వ్యూలకు ప్రత్యేక దత్తత ఏజెన్సీ కింద మొత్తం 104 దరఖాస్తులు రాగా, 90మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. 14మంది గైర్హాజరయ్యార న్నారు. వన్ స్టాప్ సెంటర్ (సఖి) కింద మొత్తం 69 దరఖాస్తులు రాగా, 57మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారని, మిగిలిన 12మంది గైర్హాజరు అయ్యారన్నారు. ఈ ప్యానెల్ లో అదనపు ఎస్పీ విఠలేశ్వరరావు, మహిళా సంక్షేమశాఖ పీడీ కె. ఉమా, డీడీ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రాజా దిబోరా, గుంటూరు సీడబ్ల్యూసీ చైర్మన్, సీడబ్ల్యూసీ సభ్యుడు, ఒంగోలు, జేజేబీ చైర్మన్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ మౌమితను అత్యాచారం హత్య చేసిన వారిపై చర్యలు తీసికోవాలి



నగరం, మేజర్ న్యూస్ : కోల్‌కతాలోని ఆర్‌జి ఖార్ మెడికల్ కాలేజిలో పిజిటి నభ్యసిస్తున్న డాక్టర్ మౌమితను అత్యాచారంచేసి, అతికిరాతకంగా చంపిన వారిపై ఎలాంటి చర్యలు తీసికోని కారణంగా స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి ఎం. రత్నకుమారి నేతృత్వంలో నిరసన తెలిపారు. శనివారం దేశవ్యాప్తంగా ఐఎంఏ, ఎపీజిజిఏ ఇచ్చిన పిలుపు మేరకు ఉదయం 9-11 గంటల మధ్య ఓపీ సేవలు నిలిపివేశారు. డాక్టర్ రత్నకుమారి మాట్లాడుతూ నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హత్యకు నిరసనగా ప్లకార్డులు చేబూని పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇన్‌చార్జి మండల తహశీల్దారు సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీహెచ్‌సీ వైద్యులు, ఇతర వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## పలువురికి ఆదర్శంగా నిలిచిన సతీష్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పట్టణంలో ప్రమాదకరంగా ఉన్నందున రోడ్డు మధ్యలో రోడ్డుకి ఇరువైపులా ఉన్న ఫ్లెక్సీలను అన్నింటిని రాజకీయాలకు అతీతంగా తొలగించాలని మున్సిపల్ శాఖ మంత్రి ఆదేశాల మేరకు గౌరవిస్తూ బాపట్ల పట్టణ యువ నాయకుడు స్వచ్ఛందంగా తను పెట్టిన ఫ్లెక్సీలను నిబద్ధత తో తొలగించి బాపట్ల ప్రజలకు ఆదర్శంగా నిలిచారు కొక్కిరాల సతీష్. అలాగే పట్టణంలో ఫ్లెక్సీలు పెట్టిన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా తీసివేసి ప్రజల ప్రాణాలను కాపాడవలసిందిగా ఆయన మనవి చేశారు.

## విద్యార్థులకు బహుమతుల ప్రధానం



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పట్టణం లోని రైలు పేట 4వ వార్డ్ ప్రైమరీ స్కూల్‌లో పిల్లలకు బండ్రెడ్డి రజని ప్రోత్సాహక బహు మతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో రజని విద్య యొక్క గొప్పతనం, మన ధర్మాన్ని కాపాడుకోవటం గురించి వివరించారు.

# జవాబుదారీ తనంతో అధికారులు వ్యవహరించాలి: ఎంపీపీ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ శాఖలకు చెందిన ప్రతి ఉద్యోగి ప్రజలకు జవాబు దారి తనంతో బాధ్యతగా వ్యవహరించాలని భట్టిప్రోలు మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు దావూరి వెంకట లలిత కుమారి అన్నారు. భట్టిప్రోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ అధ్యక్షతన మండల పరిషత్ సమావేశాలలో జరిగింది.ఎంపీపీ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు రాకుండా సంబంధిత అధికారులు అందరూ గ్రామాలలో పారిశుధ్య నివారణ చేసి,శానిటేషన్ నిర్వహించి బ్లీచింగ్ చల్లాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా అధికారులు పాటించా లన్నారు. అధికారులకు గ్రామ కార్యదర్శులు ప్రజాప్రతినిధులు సహకరించాలని ఆమె సూచించారు. ప్రతి అధికారి సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని, రానివారికి మెమోలు ఇవ్వాలని ఆమెఎండిఓ కు సూచించారు. సమావేశానికి తప్పనిసరిగా ప్రతి డిపార్టుమెంటుకు సంబంధించిన ఏఈలు హాజరుకావాలని ఆమె ఆదేశించారు.సమావేశంలో అజెండాలోని పలు అంశాలపై చర్చలు జరిపి సభ్యులు తీర్మానించారు. ముందుగా పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో పీజీ రెండవ సంవత్సర విద్య నభ్యసిస్తున్న మహిళా డాక్టర్ పై జరిగిన అఘాయిత్యానికి సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది.ఈ సమావేశంలో ఎంపీడీవో గుమ్మా చంద్రశేఖర్, ఇఓపిఆర్‌డి.టి ఊహారాణి,జడ్పిటిసి తిరువీధుల ఉదయ భాస్కరి, మండల పరిషత్ వైస్ ఎంపీపీ కౌతరపు పిచ్చియ్య శాస్త్రి, ఎంపీటీసీలు దున్నా తిరుపతి బాబు,గద్దె సుశీల,కౌతరపు పద్మావతి,డొక్కు నాగ కుమారి, వాకా వెంకటనారాయణ ,ఎన్ సాంబమ్మ, రావు రాజేశ్వరి, నన్నెపాముల చంటి పలు గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# వైసిపి నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోవాలి

**మండల తెలుగు యువత అధ్యక్షులు కాటూరి నాగేశ్వరరావు**

**ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో అల్లర్లు సృష్టించాలని చూస్తున్న వైసిపి**

**దాడి జరగకపోయినా జరిగిందని వారి పత్రికల్లో రాసుకున్న వైనం**



చెరుకుపల్లి, మేజర్ న్యూస్: ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బులుగు పత్రికలు కలిసి గొడవలు సృష్టించటానికి ప్రయత్నిస్తుంది అని మండల తెలుగు యువత అధ్యక్షులు కాటూరి నాగేశ్వరావు అన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మీ పేపర్ లో మాజీ ఎంపీపీ ఇంటిపై రాళ్ల దాడి అని వచ్చిన వార్తను మేము పూర్తిగా ఖండిస్తున్నాం. ఇలాంటి అబద్ధపు ప్రచారాలు చేసుకుంటూ వైసిపి నాయకులు పైశాచిక ఆనందం పొందుతున్నారు. గుళ్ళ పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీని మేము అడుగుతున్నాం మా నాయకుడు రేపల్లె శాసనసభ్యులు రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ మాకు నేర్పిన సంస్కారం వలనే గ్రామంలో మీరు అంతా స్వేచ్ఛగా తిరుగుతున్నారు. మాజీ ఎంపీపీ ఇంటి పైన రాళ్లు వేశారని మీ పత్రికలో రాయించుకున్నావ్ ! మా నాయకుడు పైన, మాపైన బురద జల్లి ప్రయత్నాలు ఇప్పటికైనా మానుకో. మా నాయకుడు అనగాని సత్యప్రసాద్ ప్రజల మనిషి గొడవలు సృష్టించేవాడు కాదు గుర్తుపెట్టుకో. ప్రశాంతంగా ఉన్న గ్రామాన్ని కేసులు పెట్టించి రౌడీషీట్లు ఓపెన్ చేయించింది మీరు కాదా! మీరు ఇంకా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంది అనే భ్రమలోనే ఇక్కడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు. ఇప్పటికైనా గుర్తుపెట్టుకోండి వైసిపి నాయకులకు ఒకటే చెబుతున్నా మేము మీ జోలికి రాము, మా జోలికి వస్తే ఊరుకోం జాగ్రత్తగా ఉండండి అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగర శ్రీనివాసరావు, మన్నెం సాంబశివరావు, మన్యం వినోద్, వీర నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యురాలిపై హత్యాచార దోషులను కఠినంగా శిక్షించాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కలకత్తాలోని అర్జీకర్ వైద్య కళాశాలలో పనిచేస్తున్న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార దోషులను కఠినంగా శిక్షించాలని కర్లపాలెం పిహెచ్‌సి వైద్యులు ఎం.గోపినాథ్ డిమాండ్ చేశారు.ట్రైనీ పీజీ విద్యార్థి హత్యాచారంను కండిస్తూ కర్లపాలెం పి హెచ్ సి నుంచి ఐలాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి ,మనవహారంగా ఏర్పడి కొద్దిసేపు నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా గోపినాథ్ మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకునే విధంగా వైద్యశాలలోనే మహిళా వైద్యురాలిపై జరిగిన అత్యాచారం, హత్యను ఖండిస్తున్నామన్నారు.మహిళల రక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలను రూపెంధించాలన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యురాలు సుహాన బేగం, సిహెచ్‌ఓ ఎస్.మేరిమ్మ, యు. ప్రభావతి, సుపర్వైజర్స్ ఇస్సాకు, కిషోర్, జాషువా, శేషు, కరుణాకర్, ఏ ఎన్ ఎం లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బంగ్లాదేశంలో హిందువులపై జరుగుతున్న దాడులను వెంటనే ఆపాలి

**హిందూ ఐక్య సంఘాల సభ్యులు**




నిజాంపట్నం, మేజర్ న్యూస్: బంగ్లాదేశ్ నందు హిందువులపై జరుగుతున్న మారణ కాండను వెంటనే నిలుపుదల చేయాలని హిందూ ఐక్య సంఘాల నాయకుడు చిన్న చిట్టి బాబు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రమైన నిజాంపట్నం లో రాష్ట్రవ్యాప్తంగా ఐక్య సంఘాల నాయకులతో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగ్లా దేశంలో హిందువులపై దాడులకు పాల్పడుతున్న ముష్కరులకు తగిన శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని దేశంలో శాంతి భద్రతలు ఏర్పడేలా ఐక్యరాజ్యసమితి ద్వారా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. సమర సమితి సేవా ఫౌండేషన్ నిజాంపట్నం కన్వీనర్ కాళేపల్లి గౌరీ శంకర్ మాట్లాడుతూ బంగ్లాదేశ్ లోని మైనార్టీలైన హిందువుల భద్రత విషయంలో 140 కోట్ల మంది భారతీయులు ఆందోళన చెందుతున్నారని భారత్ ఎప్పుడూ బంగ్లాదేశ్ పురోగతి అలసించే శ్రేయోభిలాషియేని అక్కడ ఉన్న మైనార్టీల హిందువులు సురక్షతన భారత్ కోరుకుంటుంది హిందువులపై జరుగుతున్న దాడులు వెంటనే ఆపాలన్నారు.

ఈ సందర్భంగా నిజాంపట్నం మొగదారమ్మ తల్లి ఆలయం నుండి బస్టాండ్ సెంటర్, జల్సా బజార్ మీదగా మెయిన్ బజార్ వరకు నినాదాలకు నిరసనలు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐక్య సంఘాల సభ్యులు కొక్కిలిగడ్డ చంద్రబాబు, కే. నాగవల్లి, ఎం. వెంకటరమణ, ఎల్. నాని, ఎం. శ్రీనివాసరావు, సభ్యులు ఉన్నారు.

## లోకేష్‌ను కలిసిన గోపికృష్ణ



బాపట్ల మేజర్‌న్యూస్: తెలుగు దేశంపార్టీ జాతీయ ప్రధాన కార్య దర్శి, ఏపీ మంత్రి నారా లోకేష్‌ను ఉండవల్లి లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభా కాంక్షలు తెలియజేశారు. బాపట్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు అల్లం గోపికృష్ణ. ఈ సందర్భంగా బాపట్ల నియోజక వర్గంలో నెలకొన్న పార్టీ పరిస్థితిపై చర్చించడం జరిగిందని తెలిపారు.

# వైద్య విద్యార్థి దారుణ హత్య నిందితులను కఠినంగా శిక్షించాలి



- బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి
- ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా
-కేంద్రస్థాయిలో పటిష్ట చట్టాలు ఏర్పాటు చేయాలి
-మీడియాతో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డా. జాలాది మణిబాబు

ఒంగోలు, మేజర్‌న్యూస్: కోల్‌కతాలో వైద్య విద్యార్థి దారుణహత్య దోషులను కఠినంగా శిక్షించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డా.జాలాది మణిబాబు డిమాండ్ చేశారు. ఐఎంఏ పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అత్యవసర వైద్య సేవలు మినహా మిగతా వైద్య సేవలు నిలిపివేసినట్లు తెలియజేశారు. ఆర్జీకర్ వైద్య శాలలో వృత్తిలో ఉన్న ఎండి రెండవ సంవత్సరం విద్యార్థిని అమానుషంగా సిమూహిక అత్యాచారం చేసి హత్య గావించిన సంఘటన అందరిని కలిచి వేసిందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వైద్యులపై దాడులు, దౌర్జన్యాలు, హత్యాచారాలు జరగకుండా పటిష్ట చట్టాలు ఏర్పాటు చేయాలని కోరారు. లేనిపక్షంలో నిరసనలు తీవ్రతరం చెస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పూర్వ అధ్యక్షులు డా. రావిపాటి జయశేర్, మాల్యాద్రి నాయుడు, దుర్గప్రసాద్, జాకబ్ జకర్య శార, మధుకిరణ్ రెడ్డి, హిమబిందు, రాధిక సరోజిని, ఆష, సోమశేఖర్, సాయిప్రసాద్ అర్పణ, డేవిడ్ విలియం, హనుమంతరావు, రామారావు, నితిన్ వరుణ్ మిత్ర, శ్రీమన్నారాయణ, మానస రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పదమూడవ రోజున శ్రావణమాస పూజలు





భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: శ్రావణమాసం పర్వ దినం సందర్భంగా పదమూడవ రోజైన శనివారం పారాయణ కార్యక్రమం కొన్నిపాటి చిదంబర రావు-భానుమతి దంపతుల గృహములో భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు నిర్వహించడం జరిగిందని శుక్రవారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బుర్లె అరుణకుమారి అన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభిరామ అనే భక్తుడు ధ్యాననిష్టలో ఉండగా ఆ దేశ రాజు ఆలయానికి రాగా అందరూ రాజుకి నమస్కరించి గౌరవించారు. కానీ రాజుని భక్తుడు పట్టించు కోలేదు.

రాజు అతనిని తట్టి ఈ రోజు తిథి ఏమని అడుగగా పౌర్ణమి అన్నాడు.కానీ ఆ రోజు అమావాస్య, భక్తుని మాటను నిజం చేయడానికి అమ్మ తన చెవి కమ్మను విసిరివేసిందన్నారు. అంతటితో అంతా వెలుగు ప్రసరించిందని, అమ్మ లీలలు అమోఘం, అద్భుతం అన్నారు. ఈ కార్యక్రమంలో మానెపల్లి ధనలక్ష్మి, ఎండూరి సూర్యప్రభ, మద్దుల నళిని,ఆత్మూరి లక్ష్మీ సునీత, కాలంగి హేమలత, మాటూరు స్వరూపారాణి, తూనుగుంట్ల సుజాత, శ్రీవాణి కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## సిట్ కేసులను వేగవంతం చేయాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో భూ కబ్జాలకు గురై, నకిలీ స్టాంపులకు కుంభకోణంలోని బాధితులకు సిపిఐ అండగా నిలుస్తుందని సిపిఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత ప్రభుత్వ కాలంలో జిల్లాలో భూ అక్రమంలో యదేచ్ఛగా కొనసా గాయని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న భూములు కూడా రక్షణ కరువైంద న్నారు. నాటి అధికార పార్టీ అండదండలతో భూకబ్జాదాకులు చెలరేగిపో యారన్నారు. 22ఏ భూములకు తమకు అనుకూలంగా రిజిస్ట్రేషన్ అనుమతులు సాధించుకుని డీకే భూములను కూడా యదేచ్ఛగా రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒంగోలులో కొంతమేర పని జరిగినప్పటికీ, మార్కాపురం, కనిగిరి ప్రాంతాలలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న సామెత చిట్ దర్యాప్తు నడిచింది అన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 19న జిల్లాలోని భూ బాధితులతో కలిసి సిపిఐ ఆధ్వర్యంలో కలెక్టర్కు వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని భూ బాధితులు విలువగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## ఒంగోలు డిఎస్పీగా శ్రీనివాసరావు బాధ్యతలు

### జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేత



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు డిఎస్పీగా ఆర్. శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు. శనివారం ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్‌ని జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. 1991సంవత్సరం సబ్ ఇన్స్పెక్టర్ గా పోలీస్ శాఖలోకి ప్రవేశించి పదోన్న తులు పొంది వివిధ విభాగాల్లో పనిచేసి ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ నుండి బదిలీల్లో భాగంగా ఒంగోలు సబ్ డివిజనల్ డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. ఒంగోలు సబ్ డివిజన్ డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డిఎస్పీకి ఎస్పీ ప్రత్యేక శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సబ్- డివిజన్ పరిధి లో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాల కట్టడి మరియు ఇతర అంశాలపై నిర్వహించాల్సిన విధులు, బాధ్యతల పట్ల జిల్లా ఎస్పీ పలు సూచనలు తెలియజేశారు.

# ధూపం సోనికకు డాక్టర్ యార్లగడ్డ బంగారు పతకం ప్రధానం



బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో 11 వ గ్రాడ్యుయేషన్ డే లో భాగంగా 2024 బ్యాచ్ లోని అన్ని విభాగములలో కలిపి అత్యుత్తమ ప్రతిభ చూపిన సివిల్ ఇంజనీరింగ్ డిపార్టుమెంటు విద్యార్థిని ధూపం సోనిక కు డాక్టర్ కృష్ణమూర్తి యార్లగడ్డ గోల్డ్ మెడల్ అవార్డును బహుమతిగా అందించారు. ఈ సంద ర్భంగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. గంగాధర్ రావు, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నజీర్ విద్యార్థినిని అభినందించారు.






## వైద్య, సిబ్బంది నిరసన ర్యాలీ

గిద్దలూరు, మేజర్ న్యూస్ : గిద్దలూరులో ప్రభుత్వ వైద్యశాల వైద్యులు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు కోల్ కత్తా ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యురాలిని అత్యాచారం చేసి ఆపై హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ గిద్దలూరు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. వైద్యురాలి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి వైద్యురాలికి నివాళులర్పించారు. మళ్లీ ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇటువంటి ఉన్మాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని వైద్యులు వైద్య సిబ్బంది కోరారు. వైద్యులు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## డాక్టర్ పై అత్యాచారానికి నిరసనగా వైద్య సేవలు బంద్ చేసిన డాక్టర్లు

రేపల్లే మేజర్‌న్యూస్: పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో మహిళా డాక్టర్ పై అత్యాచార కేసులో నిందితులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ రేపల్లె ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని వైద్యులు తమ విధులను బహిష్కరించి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం ఆర్డిఓ బిఎస్ హేలా షారోన్ తహశీల్దార్ మోర్ల శ్రీనివాసరావులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాజేంద్రప్రసాద్ డాక్టర్ వసంత వీరరాఘవయ్యలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణం లోని వైద్యులు వైద్య సిబ్బంది రైతు సంఘం నాయకులు శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## భావితరాలకు మంచి చేద్దాం

**మొదటి పేజీ తరువాయి** ప్రవేశపెట్టడంతో భారత్ అభివృద్ధి బాటలోకి వచ్చిందన్నారు. గత అనుభవాలు, భవిష్యత్తు అవసరాలను పరి గణనలోకి తీసుకుని భావితరాలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలనే లక్ష్యంతో పని చేయాలని మార్గ నిర్దేశం చేశారు. బాపట్ల జిల్లా జిడిపి పెరగాలంటే సాంఘిక సంస్థాగత అభివృద్ధికి సదుపాయాలు సమకూర్చాలని చెప్పారు. ఆర్థిక వ్యవస్థ మెరుగుపడాలంటే సమగ్ర ప్రణాళిక ఉండాలని స్పష్టం చేశారు. ప్రైవేట్ వ్యక్తుల భాగస్వామ్యంతో అభివృద్ధికి బాటలు వేసేలా ప్రణాళిక చర్యలు ఉండాలన్నారు. ప్రస్తుతం బాపట్ల జిల్లా ఆదాయ వృద్ధి రూ.36,577 కోట్లు ఉందన్నారు. జిల్లా వ్యవసాయ రంగంలో ఆదాయం 56.09 శాతం కాగా, పరిశ్రమల ఆదాయ 16.10 శాతం, ఉండగా సర్వీస్ సెక్టార్లలో ఆదాయం 27.81 శాతం ఉందన్నారు. మొత్తంగా బాపట్ల జిల్లా అభివృద్ధి రేటు 7.59 శాతంగా ఉండగా, రాష్ట్రంలో జిల్లా ఉత్పత్తి ఆదాయం 2.81 శాతంగా ఉందన్నారు. సంవత్సరంలో వృద్ధిరేటు 15 శాతానికి చేరుకోవాలన్నారు. ప్రధానంగా ఆహార ఉత్పాదకత పెరగాలన్నారు. సాంఘిక సంస్థాగత అభివృద్ధికి మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉందన్నారు. విద్యా, వైద్యం, తాగునీరు, వసతుల కల్పనతోనే ఆదాయ వనరులు వేగంగా పెరుగుతాయని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు తెలిపారు. ప్రతి ఏటా జిల్లా ఆదాయం వృద్ధి 15 శాతానికి చేరుకోవాలన్నారు. ప్రస్తుతం బాపట్ల జిల్లాలో ఒక వ్యక్తి కి ఏడాది తలసరి ఆదాయం రూ.1,96,853 లు ఉందన్నారు. వస్తువుల ఉత్పత్తి, ఉత్పాదకత, వనరులు, అవకాశాలపై ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తే ఆర్థిక వ్యవస్థ మరింత మెరుగుపడుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వైద్యురాలిపై అఘాయిత్యానికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలి

### ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి డిమాండ్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కలకత్తాలోని ఆర్‌జి.కార్ హాస్పిటల్లో డ్యూటీలో ఉన్న డాక్టర్‌ను కిరాతకంగా సామూహిక అత్యాచారం చేసి, హత్య చేసిన నిందితులను తక్షణం అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి డిమాండ్ చేశారు. ఆ ఘటనను ఖండిస్తూ శనివారం నగరంలోని సాయిబాబా గుడి సెంటర్లో మహిళా, విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడారు. ఐఎంఏ చేస్తున్న ఉద్యమానికి ఐద్వా సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నదని తెలిపారు. మన రాష్ట్రంలో వివిధ మెడికల్ కళాశాలలో కూడా రక్షణ లేదని ఏపీలో జూనియర్ డాక్టర్లు ఆందోళన కు పూనుకున్నారని, వారు చేస్తున్న ఉద్యమానికి కూడా ఐద్వా మద్దతు ప్రకటిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి బి. వెంకట స్వామి, డివైఎఫ్ఐ నగర అధ్యక్షుడు పి కిరణ్, ఐద్వా నగర నాయకులు కె. రాజేశ్వరి, బి. పెద్ద గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.







# దేశ ప్రఖ్యాత విద్యాసంస్థల సరసన బిఇసిని ఉంచాలి: ముప్పలనేని

బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో 11వ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగ జ్యోతి ప్రజ్వలన చేసి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం గౌరవనీయ ఉపకులపతి ప్రొఫెసర్ కె. గంగాధరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ ప్రస్తుత విద్యా సంవత్సరం ముగించుకొని వెళుతున్న విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంజనీరింగ్ విద్యార్థులు తమ నైపుణ్యాలను అంతర్జాతీయ ప్రమాణాలకు మించి నేటి పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రస్తుత అధునాతన ఇంజనీరింగ్ విభాగాలైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డాటా సైన్స్ లో ఉన్న పరిశోధనా అవకాశాలను వివరించారు. ప్రత్యేకంగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ భవిష్యత్తులో ఈ ప్రపంచం యొక్క ముఖచిత్రాన్ని సమూలంగా మార్చబోతుందని, ఆ రంగం యొక్క ప్రాముఖ్యతని, అందులో రానున్న వేలాది ఉపాధి అవకాశాలను గురించి విశదీకరించారు. బాపట్ల ఇంజనీరింగ్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాలు ఇటీవల నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడేషన్ వారిచే అత్యున్నత ప్రమాణాలు గల విభాగాలుగా గుర్తింపు పొందాయని ప్రకటించారు. భవిష్యత్తులో మిగతా అన్ని విభాగాలు కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలను సాధించేందుకు కృషిచేసి, బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీని దేశంలోని ప్రఖ్యాత విద్యాసంస్థల సరసన నిలిపేందుకు పరిశ్రమించాలని సలహా ఇచ్చారు. సెక్రటరీ మానం నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కాలం విలువను తెలుసుకోవాలని, ఇతర దుర్వ్యసనాలకు దూరంగా ఉండాలని సలహా ఇచ్చారు.

సమయపాలన ద్వారా అసాధ్యమైన ఏ లక్ష్యాన్ని అయినా సాధించగలమని సూచించారు. ప్రతి విద్యార్థి సమయాన్ని సద్వినియోగం చేసుకొని మంచి ఉపాధి అవకాశాలను పొందడం ద్వారా వారి తల్లిదండ్రులు గర్వించే విధంగా నడుచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నజీర్ మాట్లాడుతూ బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలోని అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ పరిశోధనాశాలలు, ఇతర అధునాతన సౌకర్యాలను గురించి వివరించారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో క్యాంపస్ ప్లేస్మెంట్స్ లో భాగంగా ఉద్యోగ అవకాశాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. వివిధ విభాగాలలో విద్య నభ్యసించి చివరి సంవత్సరం ముగించుకొని వెళ్తున్న విద్యార్థినీ విద్యార్థులు బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో తాము ఉన్నత ప్రమాణాల విద్యనభ్యసించి నందుకు ఎంతో సంతోషంగా గర్వంగా ఉన్నదని పేర్కొన్నారు. ఈ వేడుకలలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ గవర్నింగ్ బాడీ మెంబర్స్, వివిధ విభాగాల డీన్స్, అసోసియేట్ డీన్స్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, ప్రస్తుత విద్యా సంవత్సరం ముగించుకొని వెళుతున్న విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## అన్న క్యాంటీన్‌కు రూ.20వేలు విరాళం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేదల ఆకలి తీర్చాలని ఈ నెల 15న అన్న క్యాంటీన్‌లను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. దానిలో భాగంగా గిద్దలూరు పట్టణంలో ఈనెల 31న ప్రారంభించబోయే అన్న క్యాంటీన్‌కు రాచర్ల మండలానికి చెందిన సామాజిక కార్యకర్త శంకర్ నాయుడు శనివారం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డికి 20వేల రూపాయలు వారి కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చే కార్యక్రమానికి 20వేల రూపాయలు విరాళం అందించి ఆ గొప్ప కార్యక్రమంలో భాగస్వామ్యం కావటం గొప్ప విషయమని శంకర్ నాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అలిశెట్టి వెంకటేశ్వర్లు, అమ్మ ఆశ్రమం నిర్వాహకురాలు తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఐక్యంగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోండి

### డిఎస్పీ లక్ష్మి నారాయణ

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: గ్రామాలలో గొడవలకు పాల్పడకుండా ఉండి ఐక్యంగా ఉండి తమ గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని దర్శి డి.ఎస్.పి లక్ష్మి నారాయణ కోరారు. మండలంలోని కెల్లంపల్లి పంచాయతీ పరిధిలోని పలుకురాళ్ల తండా ను డి. ఎస్. పి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ గొడవలు కు పాల్పడితే అట్టి వారి పై కేసులు నమోదు అవుతాయాని వారితో పాటు తమ బిడ్డలు జీవితం కూడా నాశనం అవుతుందని అన్నారు. గ్రామాలలో ప్రజలు ఐక్యంగా ఉండి తమ బిడ్డలను ఉన్నత విద్యావంతులుగా తీర్చి దిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ముండ్లమూరు ఎస్ఐ వి.నాగ మల్లేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడే మద్దిరాలపాడులో ప్రతిష్ఠ మహోత్సవం

### భారీ ఏర్పాట్లకు కమిటీ సన్నాహాలు, ప్రముఖులకు ప్రత్యేక వసతులు

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : మండలంలోని మద్దిరాలపాడు గ్రామంలో నిర్మాణం చేస్తున్న శ్రీ ప్రసన్నాంజనేయ 29 అడుగుల విగ్రహం తోపాటు వినాయక దత్తాత్రేయ సుబ్రహ్మణ్యేశ్వర సరస్వతి శిఖర ధ్వజయంత్ర నిర్మాణ స్థాపనకు ఆదివారం నాడు ఉదయం ఆరు గంటల నుండి వేదమంత్రాలు తో వేద పండితులు శాస్త్రోహంగా ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరుగునుంది. ఈ కార్యక్రమానికి వేలాదిగా భక్తులు హాజరు అవుతారని భావించిన కమిటీ వారికి తగు ఏర్పాట్లు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. వీటితోపాటు ప్రత్యేకంగా దూర ప్రాంతాల నుండి వచ్చే వీఐపీలు ప్రత్యేక ఆహ్వానితులకు ప్రత్యేక వసతులుతో పాటు తిలకించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసేందుకు ఆలయ అభివృద్ధి దాతలు నెప్పల కృష్ణమూర్తి, ఉమాదేవి దంపతులు, కాటా శ్రీనివాసరావు, లక్ష్మి విజయ్‌కుమారి దంపతులు, తాళ్లూరి కృష్ణారావు, గుమ్మడి సురేష్ బాబు దంపతులు, సునీల్ దంపతులు, దంపతులు శ్రీకాంత్, దంపతులు



తోమాటి సుబ్బారావు, తాళ్లూరి ఆంజనేయులు, చెరుకూరి సుబ్బారాయుడు, పాలడుగు మురళి, తాళ్లూరి జగ్గయ్య, వాద్దినేని శేషయ్య, వద్దినేని నరేంద్ర, పెనుబోత అజిత్, వడ్డేళ్ళ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్విరామంగా 'డొక్కా సీతమ్మ' అన్నదానం

### 31వ రోజు అన్నదానంలో

### టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జనసేన పార్టీ జిల్లా ప్రచార కమిటీ కో-ఆర్డినేటర్ జడ బాలనాగేంద్రం పార్టీ అధినేత పవన్ కల్యాణ్ సూచనలతో ఒంగోలులో చేపట్టిన 'డొక్కా సీతమ్మ' అన్నదాన కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతోంది. శనివారం 31వ రోజు అన్నదాన కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ, ఎన్డీయే ముస్లిం మైనార్టీ జేఏసీ చైర్మన్ షేక్ కలీఫాలు అతిథులుగా హాజరైయ్యారు. స్థానిక లాయర్ పేటలోని అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా పేదలకు వడించారు. అనంతరం నూకసాని బాలాజీ మాట్లాడుతూ సుమారు నెల నుండి ఒంగోలులో డొక్కా సీతమ్మ నిత్య అన్నదాన కార్యక్రమం చేపట్టి పేదలకు విందు భోజనం పెడుతున్నారన్నారు. డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ సూచనతో ఒంగోలులో డొక్కా సీతమ్మ నిత్య అన్నదాన కార్యక్రమం చేపట్టడం ఎందరికో స్ఫూర్తిదాయకం అన్నారు. మా సహకారం కూడా మీకు ఉంటుందని జడకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు షేక్ కలీఫాల్లా భాషా, కూటమి నేతలు పాల్గొన్నారు.



## పంటలకు సకాలంలో నీరు అందే విధంగా తగు చర్యలు

### ఆర్మండ కాలువను ఇరిగేషన్ అధికారులతో

### పరిశీలించిన వేగేసిన నరేంద్ర వర్మ

పిట్టలవానిపాలెం, మేజర్ న్యూస్: మండలంలోని కోమలి గ్రామంలో కోమల శివారు మాచవరం నుండి అర్మండ కాలువను ఇరిగేషన్ అధికారులతో కలిసి బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ రాజు పరిశీలించారు.అనంతరం కోమలి గ్రామ రైతులతో మాట్లాడుతూ పొలాలకి సకాలంలో నీరు అందే విధంగా చూడాలని ఇరిగేషన్ అధికారులకు కాలువలో ఉన్న గుర్రపు డెక్క ను తొలగించాలనిఆదేశించారు. పంటలకు సకాలంలో నీరు అందే విధంగా తగు చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్యామల నాగిరెడ్డి,రైతులు, తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు ఆర్థిక పరిహారం

### శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: వినాయక చవితి పండగ వేడుకల రోజు అర్ధరాత్రి వర్షం పడడంతో విద్యుత్ ఘాతకానికి కాలువ మణికంఠ అనే యువకుడు మృతి చెందాడు. విద్యుత్ షాక్‌తో మృతి చెందిన బాధిత కుటుంబానికి రూ.5లక్షల రూపాయల చెక్కు అందచేసిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి యువకుడు తల్లికి అందజేశారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పలువురు బాధిత కుటుంబాలకు చెక్కులు పంపిణీ చేశారు. బెస్తవారిపేట గ్రామానికి చెందిన కాలువ మణికంఠ గత సంవత్సరం సెప్టెంబర్ 22వ తేదీన ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మరణించారు. ఈ విషయంపై గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత అధికారులతో మాట్లాడి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేయగా బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి రూ.5లక్షలు ఆర్థిక సహాయం మంజూరు చేశారు. సంబంధిత చెక్కును బాధితుడి సతీమణి వసుందరకు ఎమ్మెల్యే అందచేశారు.

**అర్ధవీడులో.....**

మండల పరిధిలోని అర్ధవీడు గ్రామంలో విద్యుత్ షాక్‌కు గురై యండాల రంగస్వామికి చెందిన 2గేదెలు మృతి చెందగా వారికీ రూ.65వేలు (అక్షరాల అరవై ఐదు వేల రూపాయలు) చెక్కును, కాకర్ల గ్రామానికి చెందిన మహబూబ్ పీరాకు చెందిన 13 గొర్రెలు విద్యుత్ షాక్‌తో మృతి చెందగా వారికీ రూ.1,30,000లు (అక్షరాల లక్ష ముప్పై వేల రూపాయలు) చెక్కును, అర్ధవీడు మండలం చింతమల్లెలపాడు గ్రామంలో విద్యుత్ షాక్‌కు గురై బోగెం లింగయ్యకు చెందిన ఒక గేదె మరణించగా వారికీ రూ.40వేలు (అక్షరాల నలభై వేల రూపాయలు) చెక్కును వారికీ అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు ఏ కష్టం వచ్చిన అండగా నిలుస్తారని, ప్రజా శ్రేయస్సు, సంక్షేమమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని చేసిన మేలును ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, విద్యుత్ శాఖ అధికారులు, బాధిత కుటుంబాలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ముత్తుములను సన్మానించిన విద్యా కమిటీ చైర్మన్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ని బెస్తవారిపేట మండల టీడీపీ నాయకులు పూనూరు భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఖాజీపురం గ్రామ ఎంపియుపి స్కూల్ చైర్మన్, వైస్ చైర్మన్, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్‌లు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువా వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖాజీపురం ఎంపి యుపి స్కూల్ కమిటీ చైర్మన్ పూనూరు లింగేశ్వరరెడ్డి, వైస్ చైర్మన్ యటగిరి ఆంజనేయులు, ఖాజీపురం ఫీల్డ్ అసిస్టెంట్ చలమల హర్షవర్ధన్ రెడ్డి, స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## సిపి విద్యార్థిని గృహ సందర్శన

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో శనివారం సిపి విద్యార్థిని గృహ సందర్శన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంకు జిల్లా కోఆర్డినేటర్ రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెూమ్ బెస్ట్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి గృహ సదస్సులో కార్యక్రమంలో భాగంగా కామేపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో లక్ష్మీ ప్రణవ్ అనే విద్యార్థిని తల్లిదండ్రులతో రోజువారి దినచర్య వివరాలు విద్యార్థి కేంద్రాలలో ఐఆర్పీలు ఇచ్చే సూచనలు, సలహాలు తప్పనిసరిగా పాటించాలని ఈ సందర్భంగా ఆయన పలు అవగాహన కల్పించినట్టు ఆయన తెలిపారు. బి.నాగేంద్ర వదన్, ఐఆర్పి ఎస్.నరసయ్య ఉన్నారు.

## అధికారులు బాధ్యతతో పనిచేయాలి: ఎమ్మెల్యే ఉగ్ర

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గాయం సావిత్రి రెడ్డి అధ్యక్షతన శనివారం సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని మాట్లాడుతూ మండలంలో గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలకు ప్రతి ఒక్క అధికారులు బాధ్యులవుతారని ఇక ్నుంచి అలాంటి సమస్యలు లేకుండా బాధ్యతతో పనిచేస్తేనే బాగుంటుందని హెచ్చరించారు. ముఖ్యంగా తాగునీరు ఉపాధి హామీ విద్యుత్ విద్య వైద్యం హౌసింగ్ పంచాయతీరాజ్ శాఖల పనితీరును మార్చుకోవాలని తెలియజేశారు. హనుమంతునిపాడు ఎంపీటీసీ సభ్యులు ఉడుముల సుబ్బారెడ్డి కొన్ని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా తొరతగతిన పూర్తి చేస్తామని తెలియజేశారు. దొడ్డిచింతల సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి, దొడ్డిచింతల, సీతారాంపురం, కూటాగుండ్ల గ్రామాల్లో ఆర్ అండ్ బి రోడ్డుకు సిసి రోడ్లను ఏర్పాటు చేయాలని అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఎమ్మెల్యే ప్రతిపాదనలు పంపించాలని అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి కే.లలిత, తహసిల్దార్ దిలీప్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ అధికారి శ్రీకాంత్, గృహ నిర్మాణ శాఖ




అధికారి,పంచాయతీరాజ్ బ్రహ్మయ్య, విద్య శాఖ అధికారి గుర్రం పెద్దిరాజు, వైద్య శాఖ అధికారి ప్రదీప్, వెలుగు ఏపీఎం నారాయణరావు, పరిపాలనాధికారి కృష్ణారావు, వైస్ ఎంపీపీ కొదమల బెంజిమెన్, రుద్రపాటి శోభ, ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి, సానికొమ్ము మధుసూదన్ రెడ్డి, తానిగుండాల తిరుపతిరెడ్డి, సెక్రెటరీ, వీఆర్వోలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఉగ్రకు ఘన స్వాగతం

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యువ నాయకుడు కనిగిరి ముద్దుబిడ్డ కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి తొలిసారి సొంత మండలానికి విచ్చేసిన సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ నాయకులు స్వాగతం పలికారు. మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూకనిగిరి నియోజకవర్గంలో కనిగిరి నియోజకవర్గంలో హనుమంతునిపాడు నా సొంత మండలం కనుక ప్రతి ఒక్కరూ నా యందు దయవుంచి నన్ను గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో హనుమంతుని పాడు అభివృద్ధి పథంలో నడిపేందుకు నేను సిద్ధంగా ఉన్నానని ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి కుల మత ప్రాంత రాజకీయ తారతమ్యాలు లేకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శ్యామల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, గంటా శ్రీనివాసులరెడ్డి, బెంగళూరు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## బ్యూలా అగాపే కమిటీ హాల్ శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎరిక్షన్

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: దోర్నాల మండల పాస్టర్స్, ఇవాంజిలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు ఏపీ టూరిజం వెనుక భాగంలో సుమారు 41 మందికి ఇంటి పట్టాలు పంపిణీ చేసి బ్యూలా అగాపే కమిటీ హాల్ నిర్మాణానికి ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన టిడిపి నాయకులు, బట్టు సుధాకర్ రెడ్డి, ఏరువా మల్లికార్జునరెడ్డి, జనసేన అధ్యక్షులు కేతి మురళి, షేక్ మాబు,



దొడ్డ శేషాద్రి, సంటి ఈదర మల్లయ్య, కొప్పుల సుబ్బారెడ్డి, రావి క్రింది సుబ్బరత్నం, చంటి, షేక్ మంజూర్, షేక్ రఫీ, మండల పరిధిలోని పాస్టర్ అసోసియేషన్ సభ్యులు జేమ్స్, ఇజ్రాయిల్, యోహాన్, యాకోబు, ఏసన్న, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## అన్న క్యాంటీన్‌కు లక్ష నూట పదహార్లు విరాళం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని అన్న క్యాంటీన్ కు దాతలు విరాళాలు అందచేస్తూ తమ వంతు సహకారం అందిస్తున్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని రాచర్ల మండలం, గుడిమెట్ట పంచాయతీలోని కొత్తపల్లె గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి రెడ్డి శ్రీరామాంజనేయ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. గిద్దలూరు పట్టణంలో పేదల ఆకలి తీర్చేందుకు ఈనెల31వ తేదీన పునః ప్రారంభం కానున్న అన్న క్యాంటీన్ అభివృద్ధి కోసం తన వంతు సహకారంగా రూ.100116లు (అక్షరాల ఒక లక్ష నూట పదహారు రూపాయలు) చెక్కును ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి అందచేశారు. అన్న క్యాంటీన్ అభివృద్ధికి సహకారం అందించిన రిటైర్డ్ ఉద్యోగికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రాచర్ల, బేస్తవారిపేట మండల అధ్యక్షులు కటికే యోగానంద్, సొరెడ్డి మోహన్ రెడ్డి, గోపిరెడ్డి జీవన్ రెడ్డి, దూదేకుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పేస్‌లో ముగిసిన ఇన్నోవేషన్

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ విభాగం కాలేజ్ లెవల్ ఐఐసి కార్యక్రమాన్ని వల్లూరులోని జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమం



ఈ నెల 16, 17వ తేదీల్లో ఇన్నోవేషన్ అండ్ ఎంటర్ ప్రీనియర్ షిప్ అవుట్ రీచ్ ప్రోగ్రాం ఇన్ స్కూల్ అనే అంశంపై 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. వారిని ఇన్నోవేషన్ విషయంలో ప్రోత్సహించి భవిష్యత్ జీవితానికి ఇప్పటి నుండే కావల్సిన సిద్ధపాటు గురించి సివిల్ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న జి.ఎర్రాబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డా.మద్దిశెట్టి శ్రీధర్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.జివికె మూర్తి, ప్రిన్సిపాల్ డా.వీరాంజనేయులు, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్, సివిల్ హెచ్‌ఓడి డా.జి.గణేష్ నాయుడు ప్రోత్సహించారు.

## 1154 పొగాకు బేళ్లు విక్రయాలు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పేర్నమిట్ట పరిధిలోని ఒంగోలు ఒకటవ పొగాకు వేలం కేంద్రంలో శనివారం జరిగిన వేలంలో 1154 పొగాకు బేళ్ళకు విక్రయాలు జరిగినవి. మద్దులూరు క్లస్టర్ పరిధిలో 1328 పొగాకు బేళ్లను వేలానికి అనుమతించారు. వీటిలో వివిధ కారణాలచే 184 పొగాకు బేళ్లను తిరస్కరించారు. పొగాకు కిలో ఒకటికి అత్యధిక ధర రు 358 లభించినది. కనీస ధర రూ.205లు పలికినవి. సరాసరి ధర కిలో ఒకటికి రూ.319.85 పైసలు లభించాయి. వేలంలో 18 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. వేలాన్ని నిర్వహణ అధికారి ఎం.రవికాంత్ పర్యవేక్షించారు.

# మహిళా ఉద్యోగులకు ప్రత్యేక రక్షణ కల్పించాలి

## ట్రైనింగ్ డాక్టర్‌పై అత్యాచారాన్ని నిరసిస్తూ ప్రదర్శన






చీమకుర్తి, మేజరన్యూస్: పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కలకత్తాలో గత గురువారం జరిగిన ట్రైనీ డాక్టర్ అత్యాచారాన్ని నిరసిస్తూ శనివారం చీమకుర్తిలో ప్రభుత్వ ప్రైవేటు వైద్యులు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున విద్యార్థినులు, మహిళలు, డాక్టర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర నుంచి బస్టాండ్ వరకు కొనసాగిన ఈ ప్రదర్శనలో దోషులను అరెస్టు చేసి వెంటనే శిక్షించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ వైద్యులు డాక్టర్ బి.జవహర్ మాట్లాడుతూ అర్ధరాత్రి వేళ డ్యూటీ లో ఉన్న ట్రైనీ డాక్టర్‌ను కొంతమంది దుండగులు అత్యాచారం చేసి హత్య చేయటం ప్రజాస్వామ్య దేశంలో హేయమైన చర్య అని అన్నారు. ప్రభుత్వ మహిళా వైద్యురాలు డాక్టర్ సురేఖ మాట్లాడుతూ హంతకులు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా అక్కడ ప్రభుత్వం వెంటనే అరెస్టు చేసి శిక్షించి మహిళా డాక్టర్లలో ధైర్యం నెలకొనేలా చేయాలని అన్నారు. స్థానిక జవహర్ నర్సింగ్ హెూమ్ వైద్యురాలు డాక్టర్ బి.లక్ష్మీ శారద మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళా డాక్టర్లకు మహిళా ఉద్యోగులకు ప్రత్యేక రక్షణ కల్పించాలని కోరారు. మున్సిపల్ మాజీ చైర్మన్ కౌత్రపు రాఘవరావు, లయన్స్ క్లబ్ డైరెక్టర్ చలువాది రమేష్, సెక్రెటరీ ఎస్.అంజిరెడ్డి, మర్రి లక్ష్మీనారాయణ తదితరులు ఈ అఘాయిత్యాన్ని ఖండిస్తూ బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని అన్నారు. గెలాక్సీ క్లబ్ అధ్యక్షులు ముత్యాల ప్రసాదు, లయన్స్ క్లబ్ ట్రెజరర్ సిహెచ్ పార్థసారథి, మహిళా కార్యకర్త కాశమ్మ, టెక్స్టైల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర మాజీ డిప్యూటీ డైరెక్టర్ కె చంద్రమౌళి గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎస్, గవర్నమెంట్ హైస్కూల్, జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ విద్యార్థిని విద్యార్థులతో పాటు చీమకుర్తి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం నుంచి ప్రభుత్వ వైద్యులు డాక్టర్ హనీఫ్, డాక్టర్ చైతన్య స్రవంతి, డాక్టర్ తేజస్వీ, డాక్టర్ శ్వేత, డాక్టర్ ఖాదర్ రసూల్, డాక్టర్ ఉష, డాక్టర్ సంగీతరావు, డాక్టర్ ఫణి ఈశ్వర్, అర్బన్ ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ సల్మా, బండ్లమూడి ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ జి.కమల, డాక్టర్ బి.అప్సర్ బాషా, డాక్టర్ కె.సందీప్ రెడ్డి, డాక్టర్ మాధవరావు, వెంకట్రావు, హెల్త్ ప్రొవైడర్స్, ప్రైవేటు వైద్యులు డాక్టర్ వి.విజయ్ కుమార్, డాక్టర్ శాలిని, డాక్టర్ సంధ్య, డాక్టర్ కళ్యాణి, డాక్టర్ వంశీ, డాక్టర్ అరుణ్,



## గంగవరంలో డాక్టర్ల నిరసన ర్యాలీ

తాళ్లూరు, మేజర్‌న్యూస్: పశ్చిమబెంగాల్లో వైద్య విద్యార్థిని ఆసుపత్రిలో అత్యాచారం చేసి హత్య చేసిన దుండగులను వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలి అని డిమాండ్ చేస్తూ తూర్పు గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నుండి బస్టాండ్ సెంటర్ వరకు నిరసనర్యాలీ ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శ్రీకాంత్, నర్సులు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది మస్తానమ్మ, సుశీల పాల్గొన్నారు.



## దశలవారీగా సైడు కాలువల నిర్మాణం

### - మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో దశల వారీగా సైడ్ కాలువల నిర్మాణం చేపట్టనున్నట్లు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ తెలిపారు. శనివారం సమస్య పరిష్కారం కార్యక్రమంలో భాగంగా ఒకటో వార్డులోని సాయిబాబా గుడి వీధి నందు పర్యటించి అక్కడ ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆ ప్రాంత ప్రజలు చాలాకాలంగా డ్రైనేజీ కాలువ వసతి లేక చాలా ఇబ్బంది పడుతున్న మాట వాస్తవమేనని అన్నారు. గతంలో రెండు వైపులా కాలువ నిర్మాణమునకు 11 లక్షలు మంజూరు చేశామని, కాంట్రాక్టర్ టెండర్ వేసి కూడా పని పూర్తి చేయనందున సదరు పని రద్దు అయినదని, ప్రస్తుతం ప్రజలకు ఇబ్బంది లేకుండా మట్టి కాలవ తీపించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తామన్నారు. త్వరలో రెండు వైపులా సిమెంట్ కాలువను నిర్మిస్తామన్నారు. ప్రజలు కాలవల్లో చెత్త చెదారం వేయకుండా పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. చైర్మన్‌తో పాటు కౌన్సిలర్ రామణ బోయిన ప్రశాంతి శ్రీనివాస్ యాదవ్, ఎమినిటీ సెక్రటరీ బ్రహ్మారెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు, శానిటరీ కార్యదర్శి రంతుల్లా తదితరులు పాల్గొన్నారు.



## విధులు బహిష్కరించిన వైద్యులు

దర్శి, మేజర్‌న్యూస్: కోల్‌కత్తాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యురాలిపై జరిగిన అత్యాచారం హత్యకు నిరసనగా భారతీయ వైద్య సంఘం ఐ.ఎం.ఏ ఒకరోజు బందుకు పిలుపునిచ్చింది. అందులో భాగంగా దర్శి ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సుమన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ,ప్రైవేట్ డాక్టర్స్ వైద్య సిబ్బంది భారీ ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ప్రైవేట్ వైద్యశాలలు 24 గంటల పాటు వైద్య సేవలు బహిష్కరించి వైద్యురాలి అత్యాచారం హత్యకు సంతాపం తెలియజేయాలని ప్రైవేట్ వైద్యశాలల యాజమాన్యాలు నిర్ణయించాయి. ప్రభుత్వ వైద్యులు 2 గంటలు పాటు ఓపీలు నిలుపుదల చేసి యధాస్థితిగా వైద్య సేవలు కొనసాగించారు. ఎమర్జెన్సీ సేవలు మాత్రం కొనసాగుతాయని ప్రైవేటు వైద్యశాలల యాజమాన్యాలు తెలిపాయి. ఈ ధర్నాలో డాక్టర్స్ మాట్లాడుతూ కోల్‌కత్తాలో డాక్టర్‌ను అత్యాచారం చేసి హత్య చేయడం చాలా దారుణమని వైద్యులు అంటే దేవుళ్ళని వాళ్లకే రక్షణ లేకపోతే సామాన్యులపరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడిన వారికి ఎంతటి వా వారినైనా కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాలను వైద్యులు డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో డాక్టర్‌లు సుమన్, కోటిరెడ్డి, చేతన్, బాషా, పూజ, బ్లెస్సి, గీత, పద్మ, ప్రభుత్వ ప్రైవేటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




## నిందితులను కఠినంగా శిక్షించాలి

### - వైద్య విద్యార్థినిపై అత్యాచారం, హత్య అత్యంత పాశవికం

చీరాల, మేజర్‌న్యూస్: కోల్‌కత్తాలోని ఆర్‌జికార్ మెడికల్ కాలేజి పీజీ విద్యార్థినిపై జరిగిన అత్యాచారం, హత్య పాశవిక చర్యని డాక్టర్ భవాని ప్రసాద్ అన్నారు. వైద్య విద్యార్థినిపై జరిగిన అమానుష అత్యాచారం, హత్యకు నిరసనకు వైద్యులు, జూనియర్ వైద్యులు శనివారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ రోగుల ప్రాణాలు రక్షించే వైద్యులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు వుందని, నిరంతరం రోగులకు సేవలు అందించే వైద్యులపై దాడులు చేయడం అమానుష చర్య అని అన్నారు. భవిష్యత్తుపై ఎన్నో ఆశలతో వైద్య విద్యను అభ్యసిస్తున్న ఆర్.జి.కార్ విద్యార్థినిపై కొందరు సైకోలు మానవ మృగాల్లా విరుచుకుపడి అత్యాచారం చేయడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. మహిళలకు పని ప్రదేశాల్లో, కళాశాలలో రక్షణ కల్పించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇటువంటి ఘటనలు జరిగినప్పుడు విచారణ జరిపి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటువంటి మానవ మృగాలు జనవరణలో తిరగకుండా కఠిన చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ సుభాషిణి, అమృతపాణి, హరిబాబు, శ్రీదేవి తదితర వైద్యులు పాల్గొన్నారు.

## జడ్పీటీసీ వెన్నా ఇందిరాకు పితృ వియోగం



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల జడ్పీటీసీ వెన్నా ఇందిరా తండ్రి విశ్రాంత ప్రధానోపాధ్యాయులు గాయం వెంకటరామిరెడ్డి ( 89) అనారోగ్యానికి గురైశనివారం ఒంగోలు లోని కిమ్స్ హాస్పిటల్ నందు మృతి చెందారు. ఈయన మండలంలోని పలు ప్రాంతాల్లో జిల్లా పరిషత్తు పాఠశాలలలో ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలను నిర్వర్తించారు. ఈయనకునలుగురు కుమార్తెలు కలరు. వీరిలో వెన్నాఇందిరా తర్లుపాడు జడ్పీటీసీగాను, విహెచ్ ఆర్ విద్యా సంస్థలకు చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. గాయంవెంకట రామిరెడ్డి ఉపాధ్యాయునిగా కొనసాగుతూనే మరోవైపు వివిధ సేవాకార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. ప్రముఖ శ్రీశైలం రెడ్డి సంక్షేమ సత్రం కార్యదర్శిగా, రెడ్డి వారివార్ సంఘం కార్యదర్శిగా పనిచేశారు. ఈయన కంభం నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే ఉడుముల వెంకట రెడ్డి కిస్వయానా బావమరిది గాయంవెంకటరామిరెడ్డి మృతి పట్ల ఆయన అల్లుడు వైసిపి రాష్ట్ర కార్యదర్శి వెన్నా హనుమా రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేశారు.



## దోషులను కఠినంగా శిక్షించాలి

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని గవర్నమెంట్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు కలకత్తాలోని సీనియర్ పీజీ డాక్టర్ మీద అత్యాచారం చేసి చంపినందుకు నిరసనగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వైద్య సంజీవ్ మాట్లాడుతూ వైద్యులపై దాడులు అరికట్టాలి. వైద్యురాలని చంపిన మానవ మృగాలను వెంటనే అరెస్టు చేసి ఉరిశిక్ష విధించాలి. వైద్యులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి. ప్రతి గవర్నమెంట్ హాస్పిటల్‌లో సెక్యూరిటీ నియమించాలని అన్నారు. ర్యాలీగా నటరాజ్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. దోషులను వెంటనే శిక్షించాలని భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లావణ్య హెడ్ నర్స్ ఎలిజిబెత్ ఫార్మాటిస్ట్ పిచ్చిరెడ్డి, ఆరోగ్య మిత్ర మంగళగిరి చంద్రశేఖర్, మణికుమార్, స్టాప్ నర్సులు, వైద్య సిబ్బంది, దోర్నాల గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్, విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు.



## విద్యార్థులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి

ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ప్రిన్సిపాల్ గారపాటి గోపీ చంద్ ప్రకాష్ అధ్యక్షతన శనివారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులను ప్రతిరోజు కళాశాలకు పంపాలని, అధ్యాపకులు చెప్పే పాఠాలను ఇంటి వద్ద మరలా చదివేలా చూడాలని కోరారు. విద్యార్థులు సెల్ ఫోన్స్ కాలేజీకి తీసుకురాకుండా చూడాలని తల్లిదండ్రులను కోరారు. ఈ దశలోనే తల్లిదండ్రుల, అధ్యాపకుల పర్యవేక్షణ విద్యార్థులకు అవసరమని తెలిపారు. ఈ కళాశాలలో విద్యార్థులను చేర్పించి వారికి మంచి భవిష్యత్తు అందించాలని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను కళాశాలకు పంపడమే కాకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని, వారానికి ఒక సారైనా అధ్యాపకులకు ఫోన్ చేసి విద్యార్థి పనితీరు తెలుసుకోవాలని తెలిపారు. తల్లిదండ్రుల పిల్లల గురించి అధ్యాపకులు వివరించారు. అనంతరం తల్లిదండ్రులు అధ్యాపక బృందం పరస్పరం కార్యక్రమం జరిగింది.

## 937 పొగాకు బేళ్లు కొనుగోలు

కొండేపి, మేజర్‌న్యూస్: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో శనివారం నిర్వహించిన వేలంలో పొగాకు గరిష్ఠ ధర కేజీ రూ.358లు పలికిందని వేలం నిర్వహణ అధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. అయ్యప్ప రాజుపాలెం, నరసరాజుపాలెం, పెద్ద కల్లగుంట గ్రామాలకు చెందిన రైతులు వేలానికి 1130 బేళ్లను తీసుకొని వచ్చారు. 937 పొగాకు బేళ్లు కొనుగోలు అయ్యాయి. వ్యాపారులు వివిధ కారణాలతో 193 బేళ్లను తిరస్కరించారు. పొగాకు గరిష్ట ధర కేజీ రూ.358లు, కనిష్ఠ ధర రూ.204లు, సరాసరి ధర రూ.299.44లు శనివారం నిర్వహించిన వేలంలో 17 కంపెనీలకు చెందిన వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు. ఆదివారం వేలం నిర్వహించబడదని జి.సునీల్ కుమార్ తెలిపారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎరిక్షన్ బాబు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద బొమ్మలాపురం తూర్పు పల్లె గ్రామంలో చింతలచెరువు వారి వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆశీర్వదించారు. టీడీపీ మండల ఏరువా మల్లికార్జునరెడ్డి, కూటమి నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి, అంబటి వీరారెడ్డి, జనసేన అధ్యక్షులు కేతి మురళి, కూటమి నాయకులు పాల్గొన్నారు.




### సిఐ సోమశేఖర్‌ను కలిసిన టిడిపి నాయకులు

కొండేపి, మేజర్‌న్యూస్: మండలంలో గోగినేని వారిపాలెం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు బొద్దులూరి లక్ష్మీనరసింహం (కామర్స్ లెక్చరర్) శనివారం నూతనంగా విచ్చేసిన కొండపి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.సోమశేఖర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం కొన్ని సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగలకుర్తి నరసింహం తదితరులు పాల్గొన్నారు.



## యంపిడిఓను కలసిన టిడిపి నాయకులు

దర్శి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దర్శి యంపిడిఓను టిడిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. యంపిడిఓగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన కె.కుసుమ కుమారిని శనివారం మండల పరిషత్ కార్యాలయంలో కలిశారు. యంపిడిఓను మండల టిడిపి నాయకులు పుచ్చా అచ్చిరెడ్డి, ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, బండి వెలిగండ్ల టిడిపి నాయకులు మారం శ్రీనివాసరెడ్డి కలిశారు. తమ గ్రామాలలో నెలకొన్న సమస్యలు గురించి యంపిడిఓకు తెలియచేసి పరిష్కరించాలని కోరారు. యంపిడిఓ సానుకూలంగా స్పందించారు.

# పారిశుద్ధ్య పనులు చేపట్టిన పంచాయతీ అధికారులు

### 'సూర్య' కథనానికి స్పందన

తాళ్లూరు, మేజర్‌న్యూస్: పడకేసిన పారిశుద్ధ్యం ప్రబలుతున్న జ్వరాలు నేటి దిన పత్రిక సూర్యలో వచ్చిన కథనానికి స్పందించిన పంచాయతీ అధికారులు వెంటనే పారిశుద్ధ్య పనులు చేపట్టారు. గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తూర్పు గంగవరం గ్రామంలో బొద్దుకూ రపాడు బస్టాండ్ నుంచి పుల్లారావు హెరిటల్‌కి వెళ్లే దారిలో సిసి రోడ్డు ఇరువై పులా ఉన్న సైడ్ కాలంలో చెత్తాచెదారంతో పేరుకుపోయి రోడ్డుపైకి మురుగు నీరు వస్తూ దుర్వాసన వెదజల్లుతుంది. గ్రామంలో డెంగీ జ్వరాలు, టైఫాయిడ్ తీవ్రంగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే కథనం. సూర్య పత్రికలో రావడం పాఠకులకు విధితమే. సైడ్ కాలువల్లో పూడికతీత పనులు చేపట్టారు. దోమలు వ్యాప్తి చెందకుండా



ప్రజలు జ్వరాల బారిన పడకుండా చర్యలు చేపడతామని పంచాయతీ కార్యదర్శి కె.విజయ్ కుమార్ తెలిపారు.

### జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం చేసిన వారిని

## ఖఠినంగా శిక్షించాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: కలకత్తా ఆర్‌జికర్ మెడికల్ కాలేజీలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన సామూహిక అత్యాచారం, హత్య మానవ సమాజానికి మచ్చులాగా మిగిలిపోతుందని కనిగిరి ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ కూనం యోషితా రెడ్డి అన్నారు. కలకత్తాలో జూనియర్ డాక్టర్‌పై లైంగిక దాడి చేసి హత్యకు పాల్పడిన ఘటనను ఖండిస్తూ శనివారం కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లు విధులు బహిష్కరించి ప్రభుత్వ వైద్యశాల నుండి కనిగిరి రెవిన్యూ డివిజన్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేశారు. అనంతరం కనిగిరి ఆర్డీవో పి.జాన్ ఇర్విన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ యోషితా రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి మానవమృగాలను నడిరోడ్డుపై ఉరితీసి పోలీసులు, ఈ దేశ న్యాయవ్యవస్థ ఒక అబలకు ఆమె కుటుంబానికి జరిగిన అన్యాయానికి కొంచెమైన మనఃశాంతిని కలిగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ, ప్రయివేట్ వైద్యశాలలు మరియు వైద్య కళాశాలల్లో పనిచేసే మహిళా డాక్టర్ల రక్షణ కొరకై డాక్టర్లపై ఇటువంటి అకృత్యాలకు పాల్పడే నేరస్తులను శిక్షించడానికి కఠినమైన చట్టాలను చేయవలసిన




ఆవశ్యకత ఈ దేశంలో ఉన్న అన్ని చట్టసభలమీద, అటువంటి చట్టాలు నిర్వీర్యం కాకుండా ఉండేట్టు చూడవలసిన బాధ్యత పోలీసు డిపార్ట్మెంట్ ఉందన్నారు. కలకత్తా డాక్టర్‌పై అత్యాచారం ఘటనపై నిరసన కార్యక్రమం చేపట్టిన వైద్య సిబ్బందికి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలకత్తాలో జరిగిన సంఘటన అత్యంత హేయమైనదని ఇటువంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వ వైద్య కళాశాలలలో, ఆసుపత్రులలో పనిచేస్తున్న మహిళా డాక్టర్ల సంరక్షణకు ప్రభుత్వం గట్టిచర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ అబ్దుల్ కలాం, డాక్టర్ సుబ్బయ్య, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ ప్రియర్షనందా, చంద్రష్ వైద్యశాల సిబ్బంది రమేష్ బాబు, శంకర్, మునీంద్రమ్మ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలేరమ్మకు కోటపాటి పూజలు



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మోట్రావులపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన పోలేరమ్మ అమ్మవారి ఆలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు,యారవ శ్రీనివాసులు,యిర్రి కోటిరెడ్డి, నాయబ్ రసూల్, దేవరపు మాల్యాద్రి, కోటపాటి రాజేంద్ర, గోపాల్, ప్రభాకర్, యం. శ్రీను, మాలకొండయ్య, నాగయ్య, వెంకట్ మహేష్, రసూల్, సత్యం, శేషు, కోటపాటి మహేష్, సుబ్బారెడ్డి, వసంతరాజు, మల్లికార్జున, బాషా, శనివారం వీరబాబు, రాజ తదితరులు పాల్గొన్నారు.



### విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ప్రైమరీ లెవల్, సబ్జెక్టు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రైమరీ పాఠశాల ఉపాధ్యా యులు ప్రభుత్వం నిర్దేశించినటువంటి సెషన్స్ వారీగా ఆయా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బి.మస్తాన్ నాయక్ పాల్గొని పర్యవేక్షించడంతోపాటు ఉపాధ్యా యులకు పాఠశాలలో నిర్వహించవలసినటువంటి కార్యక్రమాలు, విద్యార్థులను అభివృద్ధి పథంలోకి తీసుకురావడానికి తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు.

### డిఎస్పీని కలిసిన టిడిపి నాయకులు

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి డి.ఎస్.పి లక్ష్మీనారాయణని టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. డి.ఎస్.పి కార్యాలయంలో డి.ఎస్.పిని కలసి శాలువాతో సత్కరించి, పుష్పగుచం అందజేశారు. డి.ఎస్.పిని దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, టిడిపి యువనాయకులు దారం సుబ్బారావు, కొట్టె మల్లి, సీనియర్ టిడిపి నాయకులు సంగు కొండలు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పుల్లలచెరువు చిన్నా, నియోజకవర్గ ఐ.టిడిపి అధ్యక్షులు యస్.వి.రామయ్య,, తెలుగు యువత ఉపాధ్యక్షులు కల్లూరి సుబ్బు తదితరులు ఉన్నారు.






## వైద్యుల నిరసన ర్యాలీ

తాళ్లూరు, మేజర్‌న్యూస్: పశ్చిమ బెంగాల్‌లోని ఆర్జీకర్ మెడికల్ కాలేజీలో మహిళ జూనియర్ డాక్టర్‌పై జరిగిన హత్యకు నిరసనగా తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యరాలు ఖాదర్ మస్తాన్ బి ఆధ్వర్యంలో వైద్యుల నిరసన తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. వైద్యుల రక్షణ ప్రభుత్వ భాధ్యత అంటూ నినాదాలు చేశారు. నిరసన ర్యాలీలో వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## తాపీ మేస్త్రీల సంఘం సమావేశం

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణ తాపీ మేస్త్రీల సంఘం కార్యకర్తల సమావేశం ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగినది. ఎన్నికల సందర్భంగా అన్ని రాజకీయ పార్టీలు భవన నిర్మాణ కార్మికులు ఇసుక సరఫరా సరిగా లేనందున పనులు లేక ఇబ్బందులు పడుచున్నారు. మేము అధికారంలోకి వస్తే ఉచిత ఇసుక సరఫరా చేస్తామన్నారు. గతం కంటే ఎక్కువ ధరలకు అమ్ముతున్నారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ పథకము అమలు పరచాలని ఈనెల 19న సోమవారం రోజు భవన నిర్మాణ కార్మికులు సబ్ కలెక్టర్ కార్యాలయానికి ప్రదక్షణగా మార్కాపురం పట్టణంలోని తాపీ మేస్త్రీలు సకాలంలో ఉదయం 9 గంటలకు ఏఐటీయూసీ ఆఫీస్‌కి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ నాయకులు అందే నాసరయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి షేక్ ఖాసిం, తాపీ మేస్త్రీల సంఘం అధ్యక్షుడు రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.బుజ్జి బాబు, ఉపాధ్యక్షుడు పి.వెంకటేశ్వర్లు, సెంట్రింగ్ కొనల సంఘం నాయకులు ఎస్.జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.



## పాఠశాల కమిటీ చైర్మన్ పదవి టీడీపీ కైవశం

### చైర్మన్‌గా షేక్ షంషాద్ బేగం ఏకగ్రీవ ఎన్నిక

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పాఠశాల యాజమాన్య కమిటీ చైర్ పర్సన్‌గా షేక్ శంషాద్ బేగంని, వైస్ చైర్మన్‌గా చాట్ల సురేష్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిడిపోతు అరుణకుమారి, ఉపాధ్యాయులు నాగిరెడ్డి, గ్రామ పెద్దలు వల్లపునేని సుబ్బయ్య, కనిశెట్టి రామలక్ష్మయ్య, షేక్ మీరా మొహిద్దీన్, తూము రవి కుమార్, పట్టాభి సూర్యనారాయణ, వేమా కోటేశ్వర రావు, చాట్ల డాని, తోట కృష్ణ, సోమా సుబ్బారావు, షేక్ జలాలుద్దీన్, తోట ఆంజనేయులు, సి.ఆర్.పి.శ్రీనివాసరావు ఎన్నిక ఏకగ్రీవ కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పోలీసు సిబ్బంది శాంతిభద్రతలను పర్యవేక్షించారు. ఎన్నిక కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# జనసేన ఆత్మీయుల సమక్షంలో వాసు పుట్టినరోజు వేడుకలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర జనసేన పార్టీ కార్యదర్శి అమ్మిశెట్టి వాసు పుట్టినరోజు వేడుకలు,జిల్లా పార్టీ కార్యదర్శి సోమరౌతు అనురాధ ఆధ్వర్యం లో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని వాసుకు శుభాకాంక్షలు తెలిపారు.అనురాధ ఈ సందర్భంగా మాట్లాడుతూ జనసేన పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న వాసు మునుముందు అనేక పుట్టినరోజు వేడుకలు జరుపుకొని పార్టీ పటిష్టతకు తన వంతు కృషి చేస్తూ పేద ప్రజల పురోభివృద్ధికి పాటుపడుతూ, స్వర్గీయ వంగవీటి మోహన రంగా ఆశయ సాధనకు కృషి చేయాలని అనురాధ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చుండూరు మండల పార్టీ అధ్యక్షులు అమ్మిశెట్టి శ్రీరామమూర్తి,ఇక్కుర్తి శ్రీనివాస్,సోమరౌతు బ్రహ్మం,తాడికొండ కోటేశ్వరరావు, తాడికొండ మందయ్య,బొల్లిముంత అమ్మయ్య,పోలకంశ్రీ రామ్,సోషల్ మీడియా యూత్ నాయకులు పథకం శ్రీరామ్,నియోజకవర్గ స్థాయిలో నాయకులు కార్యకర్తలు భారీస్థాయిలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మంగళగిరిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఓటరు జాబితాపై ఇంటింటికి వెళ్లి సర్వే చేయాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: ఈనెల 20వ తేదీ నుండి ఇంటింటికి ఓటరు జాబితా పై స్పెషల్ సమ్మర్ రివిజన్ కార్యక్రమం నిర్వహించాలని రేపల్లె మండల తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు అన్నారు. శనివారం సాయంత్రం రేపల్లె మండలం తాసిల్దార్ వారి కార్యాలయంలో సమ్మర్ స్పెషల్ రివిజన్ 2025 లో భాగంగా రేపల్లె రూరల్ మండలంలోని బూతు లెవెల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 20వతేదీ నుండి హౌస్ టు హౌస్ సర్వే ప్రారంభమవుతుందని బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికి వెళ్లి సర్వే చేసి తప్పులు లేని ఓటరు జాబితా తయారు చేయాలని ఆదేశించారు. ఈసమావేశంలో పట్టణ ఆర్ఐ పెద లంక రాంబాబు,సీనియర్అసిస్టెంట్ నాగేశ్వరరావు,బిఎల్వోలు పాల్గొన్నారు.

# విద్యాంజలిలో పాఠశాల అవసరాలు నమోదు చేయండి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: విద్యాంజలి పోర్టల్లో ప్రతి పాఠశాల యొక్క అవసరాల నమోదు చేయు ప్రక్రియను చేయాలని బాపట్ల జిల్లా సమగ్ర శిక్ష సహాయ పర్యవేక్షణ అధికారి బి.మోజేష్ అన్నారు. శనివారం కర్లపాలెం మండ లంలో జరుగుతున్న పాఠశాల సముదాయాల శిక్షణా తరగతులను ఆయన సందర్శించారు. ఈ కార్యక్ర మానికి స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.వెంకట్రాజు అధ్యక్షత వహించగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారిఎన్ విజయశ్రీ మాట్లాడుతూ విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈ పోలీసు రావు, పరిశుద్ధరావు, పి.ఉషా కిరణ్, గుడారంకయ్య. పి.వెంకట్రావు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి పై పాట విడుదల



బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం శృంగారపురం గాయకుడు, సంగీత దర్శకుడు పసుపులేటి పవన్ శ్రీ శాస్త అయ్యప్ప స్వామి వారి మీద ఒక అద్భుతమైన పాటని రూపకల్పన చేశారు. ఈ పాటని గురుస్వామి వేంకటేశ్వరరావు శబరిమల అయ్యప్ప సన్నిధానం లో విడుదల చేసారు. ఇంకా అయ్యప్ప మీద చక్కటి పాటలు మున్ముందు చేయబోతున్నట్లు పవన్ శ్రీ తెలిపారు. ఇంకా తన సంగీత ప్రయాణం లో ఆ అయ్యప్ప దయతో ముందుకు సాగాలని గురుస్వామి ఆకాంక్షించారు.

# విద్యార్థులకు బహుమతి ప్రధానం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భారత స్వతంత్ర దినోత్సవం సందర్భంగా అద్దేపల్లిలోని మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ,సిఐటియు నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులను భట్టిప్రోలు ఎంఈఓ నీలం దేవరాజు శనివారం అందించి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్రోద్యమం పట్ల విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి ఉండాలి బ్రిటిష్ వారి నుండి దేశానికి స్వాతంత్రం సాధించడానికి ఎంతోమంది యువకులు విద్యార్థులు పోరాడారని ప్రాణాలను కూడా త్యాగం చేశారు. అటువంటి వారిని మనం ఈ సందర్భంగా జ్ఞాపకం చేసుకోవాలని వారి జీవిత చరిత్రను కూడా చదవాలని కోరారు స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడిచిపోయిన దేశంలో ఇంకా అసమానతలు ఉన్నాయని,దానిని రూపుమాపాలంటే ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి జ్ఞానం చదువు ద్వారా మాత్రమే అందుతుందని పిల్లలందరూ ఉపాధ్యాయులు చెప్పిన విషయాలను నేర్చుకోవడం ఇతర పెద్దలు చెప్పిన అంశాలను వినడం ద్వారా నేర్చుకోవడం ద్వారా సమాజంలో మంచి గుర్తింపును పొందుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు పి మనోజ్ కుమార్,స్కూల్ హెచ్ఎం ప్రశాంతి,తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ మాధురి, వైస్ చైర్మన్ అమ్రేష్ తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యాకమిటీ ఎన్నికల్లో విజయం సాధించిన వేగేసిన సేన

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: పిట్టలవానిపాలెంలో విద్యాకమిటీ ఎన్నికలు ఎంతో సాగాయి. నువ్వా నేనా అనే విధంగా ఎన్నికల సాగడంతో ప్రజల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.ఈ తరుణంలో వాయిదా పడిన ఎన్నికలు ఈరోజు అనగా శనివారం కట్టుదిట్టంగా ఏర్పాటు చేశారు. జరిగిన ఎన్నికలు కూడా పార్టీ రంగు పులుముకున్నాయి. కానీ ఆరవ తరగతిలో మూడు స్థానాలు ప్రతిపక్ష వర్గం దక్కించుకోగా మిగిలిన స్థానాలు మొత్తం అధికార పక్షం దక్కించుకున్నాయి. దీంతో మూడు స్థానాలు ప్రతిపక్ష పార్టీకి 12 స్థానాలు అధికార పక్ష పార్టీకి కైవసం అయ్యాయి. ఈ పరిణామంతో చైర్మన్ వైస్ చైర్మన్ అధికార పార్టీ దక్కించుకుంది. స్థానిక శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ ఇలా కాలో ఆయన సైనికులు ఎంత చాకచక్యంగా రాజకీయ పావులు కదపడంతో విజయం వారి సొంతమైంది.ఈ పరిణామంతో అధికార పార్టీపై విశ్వాసం ప్రజల్లో ఎంత మేరకు ఉందో బహిర్గతం అయింది.

# వార్షికోత్సవానికి నూతన వస్త్రాల వితరణ



బాపట్ల రూరల్, మేజర్ న్యూస్: ఎవరు ఆపదలో ఉన్న మేమున్నామంటూ నేటి సమాజంలో సామాజిక బాధ్యత అమలపరుస్తూ బాపట్ల ప్రజల మన్నాలు పొందుతున్న ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సంస్థ రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నివాసం కూడా లేని నిరుపేదలకు నూతన వస్త్ర దానం చేశారు.పేదలకు సహాయం చేయడంలో వచ్చే సంతోషం ఎంతో సంతృప్తిని మిగులుస్తోందని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ గౌరవాధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు అన్నారు. బాపట్ల మండలం పిన్నిబోయిన వారి పాలెం కాలువ కట్టపై నివసించే గిరిజన కుటుంబాలకు శనివారం నూతన దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వేజెండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆర్గనైజేషన్ రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో సుమారు 80 మంది గిరిజనులకు దుస్తులు పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఇప్పటికి వరుకు ఆపదలలో ఉన్న బాధితులకు ఒక్కొక్క కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తూ వచ్చామని,ప్రస్తుతం అధిక సంఖ్యలో గిరిజనుల కుటుంబాలకు దుస్తులు పంపిణీ చేపట్టామన్నారు.ఆర్గనైజేషన్ కార్యదర్శి బత్తుల సురేష్ మాట్లాడుతూ కాలవకట్టాల వెంబడి ఉండే గిరిజన కుటుంబాలకు దుస్తులు పంపిణీ చేస్తున్నామని,రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్తామని చెప్పారు.తాము నిర్వహించే కార్యక్రమాలకు సహాయ సహకారాలు చేసే ప్రతి ఒక్క సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బంౘ్రెడ్డి గోపి, ట్రెజరర్ జోగి సువర్ణరాజు, సభ్యులు తన్నీరు గోపి, బండి శ్రీనివాసరావు, యలవల శ్రీనివాసరావు, యాసం రాజా రమేష్, విన్నకోట శ్రీనివాసరావు,నరాలశెట్టి నాగరాజు,కొక్కిరాల సతీష్, నూతి శ్రీను, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యరాలు పై అత్యాచార దోషులను కఠినంగా శిక్షించాలి

పిట్టలవానిపాలెం, మేజర్ న్యూస్:కలకత్తాలోని అర్జీకర్ వైద్య కళాశాలలో పనిచేస్తున్న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార దోషులను కఠినంగా శిక్షించాలని చందోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు వైద్య సిబ్బంది నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా చందోలు సెంటర్లో మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ లోకేష్,డాక్టర్ చంద్రిక, సూపర్వైజర్ నరసింహారావు, వైద్య సిబ్బంది మరియు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# భూమి ఆరోగ్యానికి ప్రకృతి వ్యవసాయమే పరిష్కారం



నగరం, మేజర్‌న్యూస్: మారుతున్న వాతావరణానికి అనుగుణంగా వరి సాగులో కలుపు నివారణ, చీడపీడల నిర్మూలనకు తగిన చర్యలు తీసికోవాలని, భవిష్యత్తులో భూమి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలంటే ప్రకృతి వ్యవసాయం ఒక్కటే పరిష్కారమని పలువురు శాస్త్రవేత్తలు ఉద్భోదించారు. మండల పరిధిలోని పూడివాడలో గుంటూరు ఆత్మసౌజన్యంతో నిర్వహించిన శిక్షణా శిబిరానికి స్థానిక మండల వ్యవసాయాధికారి వి.రమేష్‌బాబు అధ్యక్షత వహించారు. శిబిరంలో జిల్లావనరుల కేంద్రం ఏడిఏ అక్తర్ హుస్సేన్, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ జె. రాధాకృష్ణ, ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనీ కె.మారయ్యలు రైతులకు అవగాహన కల్పించారు. భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం చేయాలంటూ సూక్ష్మ, స్థూల పోషకాలు అవసరానికి మించి వాడకుండా భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా వినియోగించాలన్నారు. ఘన, ద్రవ జీవామృతం, కషాయం తయారీ విధానాన్ని శాస్త్రవేత్తలు రైతులకు వివరించారు. కార్యక్రమంలో పూడివాడ పరిసర ప్రాంత రైతులు, కౌలుదారులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో సత్వర కేసులు పరిష్కారానికి కృషి చేయాలి



రేపల్లే మేజర్‌న్యూస్: రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర హైకోర్టు వారు జారీ చేసిన ఉత్తర్వుల మేరకు సెప్టెంబర్ 14వ తేదీ న జరిగే జాతీయ లోక్అదాలత్ నందు సత్వర కేసుల పరిష్కారానికి పోలీసు అధికారులు సిబ్బంది కృషి చేయాలని రేపల్లె కోర్టు సీనియర్ సివిల్ జడ్జి టి వెంకటేశ్వర్లు అన్నారు శనివారం స్థానిక న్యాయస్థానం భవనం నందు రేపల్లె పట్టణ రూరల్ పరిధిలోని అన్ని పోలీస్‌స్టేషన్లో ఎస్సైలు ఏఎస్ఐలు సిబ్బంది తో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా న్యాయమూర్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సివిల్ క్రిమినల్ ప్రీలిటిగేషన్ బ్యాంకు వివాదాలు లావాదేవీలు రవాణా పెట్టీ కేసులు రాజీ పడదగిన కేసులను అదాలత్లో పరిష్కారం అయ్యే విధంగా కోర్టు కానిస్టేబులు పోలీస్ స్టేషన్ల ఎస్సైలు సిబ్బంది సహకరించాలని గతంలో కన్నా మిన్నగా కేసులు పరిష్కార అయ్యేవిధంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేపల్లె పట్టణ ఎస్సై హరిబాబు నిజాంపట్నం ఎస్సై తిరుపతిరావు బట్టిపోలు నగరం చెరుకుపల్లి అడవులదీవి చోడాయిపాలెం ఎస్సైలుస్టేషన్ సిబ్బంది కోర్టుకానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# దివ్యాంగుల కార్యాలయం కోసం కొంత స్థలం ఇప్పించండి



రేపల్లే, మేజర్‌న్యూస్: దివ్యాంగుల కార్యాలయం కోసం పట్టణంలో ఎక్కడైనా కొంత స్థలం ఇప్పించాలని అరుణశ్రీ దివ్యాంగుల సేవా సంక్షేమ సంఘం సభ్యులు రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష కార్యదర్శులు మురళీకృష్ణ, మధుసూదన్ రావులు మాట్లాడుతూ అలాగే దివ్యాంగుల ఏ.డి కార్యాల యం ప్రస్తుతం బాపట్ల జిల్లా ఎర్పడిన తరువాత కూడా ఒంగోలు పట్టణం లో ఏర్పాటుచేశారు. అక్కడకు మా దివ్యాగులు చెరుకోవటం కష్టతరమైంది కావున మా యందు దయ ఉంచి సదరు ఏ.డి ఆఫీసును, బాపట్లలో గాని లేదా రేపల్లెలో ఎర్పాటు చేయవలసినదిగా కోరుకుంటున్నామని తెలిపారు. అలాగే రేపల్లె మున్సిపాలిటీ పరిధిలో నిర్మించిన, నిర్మించుచున్న మునిసి పల్ షాపింగ్ కాంప్లెక్స్ లు వ్యాపార సముదాయ కాంప్లెక్స్ లలో వ్యాపారం చేసుకొని సాధికారత సాధించుకొను నిమిత్తము రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయుచున్న రిజర్వేషన్ కోటాను అనుసరించి దివ్యాగులకు షాపులను కేటాయించి దివ్యాగుల అభ్యున్నతికి తొడ్పాటు అందించగలరని మంత్రి అనగాని సత్య ప్రసాద్ ను కోరారు. కావున మా ఈ 3విన్నపములను త్వరగా పరిస్కారం చేస్తారని దివ్యాంగ సంఘ నాయకులు ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో కోశాధికారి షేక్. ఖాదర్ వలి,గౌరవ అధ్యక్షులు మేకా ఉమా మహేశ్వరరావు, దోవా. గోపినాథ్, నందికట్ల. ఓబులేశ్వరరావు, శాసన. పాములు తదితరులు పాల్గొన్నారు.



## రిమాండ్ ఖైదీలకు ఉచితంగా న్యాయవాది ఏర్పాటుకు అవకాశం

దర్శి, మేజర్‌న్యూస్: సబ్ జైలులో రిమాండ్ ఖైదీలకు న్యాయవాది లేక పోతే ప్రభుత్వమే ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తుందని లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సభ్యులు పరిటాల సురేష్ తెలిపారు.సబ్ జైల్ సూపర్డెంట్ వెంకటరమణ ఆధ్వర్యంలో దర్శి కోర్టు న్యాయవాది లీగల్ ఎయిడ్ కౌన్సిల్సభ్యులు పరిటాల సురేష్, దర్శి సబ్ జైల్‌లో ఖైదీలకు అందుతున్న న్యాయ సహాయం, భోజన సదుపాయాలను ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. సబ్ జైలులో ఎవరికైనా న్యాయవాది లేకపోతే ప్రభుత్వం న్యాయవాదిని ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా స్వేచ్ఛగా ఉండాలని ఖైదీలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న కాలనీల్లో అక్రమాలపై విచారణ జరిపించాలి : మిరియం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు గ్రామంలో గతంలో జగనన్న కాలనీలో భారీ అక్రమాలు జరిగాయని మాజీ ఎంపీటీసీ సభ్యుడు మిరియం శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇల్లు లేని అర్హులకు ఇళ్లస్థలాల కేటాయించకుండా అనర్హులకు ఇళ్ల స్థలాలు కేటాయించి పేదలకు తీవ్ర అన్యాయం చేశారని, ఇల్లు ఉన్నా ఒక కొడుకు ఉన్న వారికి ఇల్లు కేటాయించడం ఎంతవరకు న్యాయంగా ఉందన్నారు. అలాగే వాలంటీర్లు వాళ్ళ ఇష్టారాజ్యంగా ఇళ్ల స్థలాలు పొందారని ప్రస్తుతం ఇళ్ల స్థలాలు కేటాయించి ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారినిపై విచారణ జరిపితే సగానికి పైగా అనర్హులు ఉన్న విషయం తెలుస్తుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ తీసుకొని జగనన్న కాలనీలో జరిగిన అక్రమాలపై పూర్తి స్థాయి విచారణ జరిపించాలని శాసనసభ్యులకు శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.




## అభివృద్ధి ప్రధాత ముత్యాల నారాయణరెడ్డికి సన్మానం

సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అయ్యలూరివారిపల్లె గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రధాత, పంచాయతీ సర్పంచ్ ముత్యాల భారతినారాయణరెడ్డిని గ్రామస్థులు అభిమానులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం గ్రామంలోని లలితాదేవి దేవస్థానం నందు శ్రావణమాసం రెండవ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం పూజల్లో ముత్యాల నారాయణరెడ్డి గ్రామస్థులు అభిమానులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులు గ్రామస్థులు దేవస్థానం ఆవరణలో నారాయణరెడ్డిని సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలోని అన్నివర్గాల ప్రజల అభిమానంతో సర్పంచుగా ఏకగ్రీవంగా ఎన్నికై స్వంతఖర్చులతో పంచాయతీలోని అయ్యలూరివారిపల్లె, జినుగువారిపల్లె గ్రామాల ప్రజలకు అవసరమైన అన్నివసతులు కల్పించి పంచాయతీని అన్నిరంగాల్లో అభివృద్ధిచేస్తూ సమాజసేవలు ప్రజాసేవ లక్ష్యంగా నిరంతరం పనిచేస్తూ మండలంలో పలు పాఠశాలల్లో కార్యక్రమాలకు తనవంతు సహకారం అందిస్తూ అయ్యలూరివారిపల్లె పంచాయతీని ఆదర్శంగా అభివృద్ధి చేస్తున్న ముత్యాలనారాయణరెడ్డి దంపతులకు అమ్మవారి చల్లని ఆశీస్సులు అందజేసి ప్రజల దీవెనలతో మరిన్ని అభివృద్ధి సేవాకార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అభిమానులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నత్తనడకగా జలజీవన్ సర్వే

- ఉద్యోగులపై ఎంపిడిఓ నరసింహారావు ఆగ్రహం
- ఈ నెల 19కి 100శాతం సర్వే పూర్తి కావాలని ఆదేశం
- సచివాలయ సిబ్బంది సహకరించలేదంటున్న పంచాయతీ కార్యదర్శులు ఆరోపణ
- సహకరించని సిబ్బందికి మెమోలు తప్పవు: ఎంపీడిఓ నరసింహులు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడు పాడు గ్రామంలో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ నరసింహులు అత్యవసర సమావేశం నిర్వహించారు జలజీవన్ మిషన్ సర్వే జిల్లాలో లాస్ట్ స్థానంలో తర్లుపాడు మండలం ఉందని నిన్న కలెక్టర్ ఆఫీస్ లో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ తెలిపారని పంచాయతీ కార్యదర్శులకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సమావేశంలో ఎంపిడిఓ నరసింహులు తెలియజేశారు. డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్ జలజీవన్ మిషన్ సర్వేపై పదే పదే అధికారులను సూచిస్తున్నారు అని ఈ నెల ఆగస్టు 19కి పూర్తి సర్వే సబ్మిట్ చేయాలనీ అన్నారు, మండలంలో 10శాతం కూడా కాలేదని ఆగస్టు 19నాటికి 100శాతం పూర్తి కాకపోతే ఉన్నంతధికారులు సీరియస్ యాక్షన్ ఉంటుందని తెలిపారు, పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్, మహిళా కానిస్టేబుల్స్, సర్వేయర్లు సిబ్బంది సహకరించటం లేదని ఎంపిడిఓ నరసింహులు దృష్టికి తీసుకెళ్లారు. ఎవరైతే సహకరించని సిబ్బంది ఉంటారో వారిని తమ దృష్టికి తీసుకొస్తే మెమో జారీచేస్తానని అన్నారు. అనంతరం పంచాయతీలో పలు అభివృద్ధిపై తీర్మాణాలు చేయాలని అన్నారు. ఈ వర్షాకాలంలో సైడ్ కాలవలలో ము మురుగునూరు నిలబడి దోమలు అధికంగా ప్రజలు రోగాల బారిన పడకుండా ఫాగింగు, ఆయిల్ బాల్స్ వంటి చర్యలు పంచాయతీ కార్యదర్శిలను సూచించారు. పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తర్లుపాడు మండలానికి అభివృద్ధి పనుల కోసం మూడు కోట్ల 25 లక్షల నిధులు మంజూరు అయ్యాయి అని పంచాయతీలో కావలసిన అభివృద్ధి పనులకు తీర్మానాలు గ్రామసభలు నిర్వహించి పంచాయతీ తీర్మానం మండల స్థాయిలో మండల తీర్మానాలు అభివృద్ధి పనులు చేయాలని అన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాగరాజు మాట్లాడుతూ అభివృద్ధి పనులకు తర్లుపాడు మండలానికి రెండు కోట్ల 60 లక్షల రూపాయలు నిధులు మంజూరయ్యాయని అభివృద్ధి పనుల కోసం పంచాయతీ తీర్మానము మండల స్థాయిలో మండల తీర్మానాలు చేయాలని అన్నారు, ఈసీ ఎన్ఆర్‌జిఎస్ పనులు హార్టికల్చర్ సంబంధించిన 150 పనులు శాంక్షన్ అయ్యాయని వాడి సంబంధించిన పనులను సత్వరమే పూర్తి చేయాలని టెక్నికల్ అసిస్టెంట్లకు ఫీల్ ఆఫీసర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ బుర్రి వెంకటేశ్వర్లు, తర్లుపాడు మండల పంచాయతీ కార్యదర్శులు సుధాకర్ బాబు, గీత, పద్మ శిరీష, శివ, గోపి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశ వేడుకలో బీజేపీ నేతలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణ భారతీయ జనతా పార్టీ నాయకులు మార్కాపురం అసెంబ్లీ భారతీయ జనతా పార్టీ కన్వీనర్ పివి కృష్ణా రావు మార్కాపురం వారు నూతనంగా నిర్మించిన గృహ ప్రవేశానికి జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, ప్రముఖ దినపత్రిక రిపోర్టర్ ఏస్‌వి కృష్ణా రావు తదితరులు పాల్గొన్నారు.



## చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: రవాణా సౌకర్యం లేని గ్రామాలను గుర్తించి, అక్కడి ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందుతన్నది లేనిది సమాచారం తెలుసుకొని, వారికి వివిధ రకాల ప్రభుత్వ పథకాలు,ఫలాలు అందాలనే సదుద్దేశంతో ఏపీ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మరియు ప్రకాశం జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ వారి ఆదేశాల మేరకు గిద్దలూరు మండల న్యాయ సేవాధికారి సంస్థ వారి ఆధ్వర్యంలో గిద్దలూరు మండలంలోని అంబవరం, వెల్లుపల్లి గ్రామాలను గుర్తించి అక్కడి ప్రజలకు వివిధ రకాల ప్రభుత్వ పథకాలపై, వివిధ రకాల చట్టాలపై శనివారం అవగాహన సదస్సును గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్ ఆధ్వర్యంలో జరిగినది. ఉచిత న్యాయ సలహా సర్వీసెస్ కింద టోల్ ఫ్రీ నెంబర్ 15100 గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంబవరం సర్పంచి ఎస్.కృపమ్మ, ఉప సర్పంచ్ సూర్యనారాయణ రెడ్డి, పంచాయితీ సెక్రటరీ పి. రామకృష్ణారావు, వీఆర్వో జి.అచ్చయ్య, వెల్లుపల్లి పంచాయతీ సెక్రటరీ కె.గంగాధర్, ఎల్లుపల్లి గ్రామం మహిళా పోలీస్ కే.అరుణ, గిద్దలూరు ప్యానల్ లాయర్ ఎం.పిచ్చయ్య యాదవ్, పారాలీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూదన్ రావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## పాఠశాల సముదాయ సమావేశాలు

సి.యస్.పురం, మేజర్‌న్యూస్: శనివారం మండలంలోని సి.ఎస్.పురం, నల్లమడుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పాఠశాల సముదాయ సమావేశాలు నిర్వహించారు. పాఠశాల సముదాయ సమావేశంలో ఎంఇఓలు ఆర్.కొండారెడ్డి, జె.ప్రసాదరావులు పాల్గొని రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యాప్రదేశ్ 90రోజుల కార్యక్రమాలను ఉపాధ్యాయులు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ఈ సందర్భంగా ఎంఇఓలు మాట్లాడుతూ విద్యార్థుల్లో శారీరక మానసిక అభివృద్ధికి దోహదపడే విధంగా ఆలోచనాశక్తిని అభివృద్ధి చేసేవిధంగా విద్యాప్రదేశ్ కార్యక్రమాలు రూపొందించినట్లు అన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా సిలబస్ నిర్ణీత సమయంలో పూర్తిచేసే విధంగా తప్పనిసరిగా బోధన చేయాలని డ్రాపవుట్స్ పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించాలని సూచించారు. పాఠశాల యాజమాన్య కమిటీలకు త్వరలో శిక్షణా కార్యక్రమం చేపట్టనున్నట్లు పాఠశాల అభివృద్ధి విద్యాభివృద్ధికి పియంసిలను భాగస్వాములు చేయాలని ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఉపాధ్యాయులు పనిచేసి మంచిఫలితాలు సాధించే విధంగా కృషిచేయాలని ఎంఇఓలు ఉపాధ్యాయులకు సూచించారు. ఈసమావేశాల్లో పాఠశాల కాంప్లెక్స్ చైర్మన్లు షేక్ ఖాదరున్నిసాబేగం, బి.డేవిడ్, సీఆర్పీలు వి.సతీష్ కుమార్, బేగం, మహేశ్వరరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆటో తిరగబడి ఒకరు మృతి, ఇరువురికి గాయలు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఆటో తిరగ బడి ఒకరు మృతి చెందాగా, మరో ఇరువురు తీవ్ర గాయలు అయిన సంఘటన శనివారం ఉమామహేశ్వర పురం గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. స్థానికులు కథనం మేరకు వేముల గ్రామానికి చెందిన షేక్ మౌలాబీ, మీరబీ మరి కొందరు వంట పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా ఉమామహేశ్వర పురంలో వంటకు వెళ్లి వస్తు ఆ గ్రామ సమీపంలో ఆటో తిరగ బడింది. ఈ సంఘటనలో షేక్ మౌలాబీ, మీరబీ, వెంకటేశ్వర రెడ్డి గాయలు అయ్యాయి. మౌలాబీ (35)తీవ్ర గాయలు కావటంతో ప్రైవేట్ వాహనంలో ఒంగోలు తరలిస్తుండగా మేదరమెట్ల వద్దకు వెళ్లే సరికి మృతి చెందింది. మృతురాలుకు కుమారుడు, కుమార్తె కలరు. మృతురాలు భర్త కాలేషా ఐదు సంవత్సరాలు క్రితం మృతి చెందాడు.



## ప్రతి పాఠశాలలో ప్రతిరోజు ఈ యాక్టివిటీస్ చేయించాలి

### - జిల్లా సమగ్ర శిక్ష ఏఎంఓ రమేష్

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో శనివారం పైమని కాంప్లెక్స్ సమావేశం మండల విద్యాశాఖ అధికారి బి.నాగేంద్ర వదన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంకు జిల్లా సమగ్ర శిక్ష ఏఎంఓ ఎం.రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాప్రదేశ్ 90 డేస్ ప్రోగ్రాం గురించి ప్రతి పాఠశాలలో ప్రతిరోజు ఈ యాక్టివిటీస్ చేయించాలని తద్వారా విద్యార్థులలో దాగి ఉన్న సామర్థ్యాలను ప్రతిభను గుర్తించడానికి ఆటపాటలతో విద్యను అందించడానికి ఉపయోగపడతాయని ఈ సందర్భంగా అవగాహన కల్పించారు ప్రతి కాంప్లెక్స్ సమావేశం నందు ఒక్కొక్క పాఠశాల నుండి టిఎల్‌ఎంను తెప్పించవలసినవి తెలియజేశారు. మండల విద్యాశాఖ అధికారి బి.నాగేంద్ర మాట్లాడుతూ కాంప్లెక్స్ సమావేశాలలో చర్చించవలసిన అంశాలు పాఠశాల యందు అమలు చేయాలని విద్యార్థులను క్రమశిక్షణ నైతిక విలువలు అలవర్చుకునే విధంగా తీర్చిదిద్దాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. ఇచ్చిన ఎజెండా ప్రకారం, పాఠశాల జయిస్తున్న యాక్టివిటీస్ గురించి కాంప్లెక్స్ నందు సమగ్రంగా చర్చించాలని చర్చలు ఎందు అందరూ ఉపాధ్యాయులు ఆసక్తిగా పాల్గొనాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.



## వడ్డెర సంఘం నాయకులు హనుమంతరావు సతీమణి రమణమ్మ మృతి

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక వడ్డెరపాలెంనకు చెందిన వడ్డెర సంఘం నాయకులు కుంచాల హనుమంతరావు సతీమణి రమణమ్మ గత కొంత అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందినది. శనివారం టిడిపి నాయకులు తన్నీరు శ్రీనివాసరావు, పి.ఇంద్ర బాబు, కుంచాల ఆంజనేయులు, మద్దిరాల శీను తదితరులు రమణమ్మకు వారి నివాసం వద్ద నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## త్రాగునీరు పైప్ లైన్ మరమ్మతులకు ఆదేశాలు

బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పట్టణం గడిచిన ప్రభుత్వంలో రోడ్డు విస్తరణలో భాగంగా నూతన డ్రెయిన్స్, త్రాగునీరు పైప్ లైన్లు, నూతన తారు రోడ్లు పునరుద్ధరించారు వాటిలో నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా పనులు పూర్తి చేశారు అందుకారణంగా కొత్త బస్టాండ్ నుండి గడియార స్తంభం వరకు అనేక ప్రదేశాలలో పైప్ లైన్ ల నుండి నీరు వృధా అవుతూ ఉందని ఉదయం అనేక ప్రదేశాల్లో ఈ సమస్యలు గుర్తించామని తక్షణమే పరిష్కార మార్గాలు చేపట్టాలని కీలక ఆదేశాలు జారీ చేశామన్నారు బాపట్ల పురపాలక సంఘ కమిషనర్ వి నిర్మల్ కుమార్.

# వాక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడండి

### జిల్లా వాక్ఫ బోర్డు అధికారులు ముందు ఆవేదన వ్యక్తం చేసిన ముస్లింలు

పొదిలి, మేజర్ న్యూస్ : పొదిలి వక్స్ బోర్డు భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని టిడిపి పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్ తో పాటు పలువురు ముస్లిం నాయకులు జిల్లా వక్స్బోర్డు అధికారులు, తాసిల్దార్ కు విన్నవించారు. శనివారం స్థానిక పెద్ద మస్జిద్ నందు జరిగిన ఈనాం భూముల బహిరంగ వేలం కార్యక్రమం జరిగింది. సందర్భంగా వక్స్ భూములు చాలా అన్యాక్రాంతం జరిగాయాని, దానికి సంబంధించి అధికారులు చర్యలు తీసుకొని కోట్లాది రూపాయలు విలువైన భూములని కాపాడాలని ముల్లా ఖుద్దు స్,ముస్లింలు కోరారు.పెద్ద మస్జిద్ నందు జరిగిన ఈనాం భూముల బహిరంగ వేలం నందు సర్వే నెంబర్ 888/4 లో 160 ఎకరాలను బహిరంగ వేలం కు ప్రకటన ఇచ్చారని. కానీ అక్కడ వేలం కు సుమారు 136 ఎకరాల భూమినే వేలం వేశారన్నారు. మిగిలిన 24 ఎకరాల భూమి ఏమైందని పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు ముల్లా ఖుద్దుస్ కమిటీ సభ్యులని, వాక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్లు జుబేర్, అహ్మద్ బాషా, తాసిల్దార్ ఎం వి కృష్ణారెడ్డి లను ప్రశ్నించారు.వక్స్ భూములు కేవలం మూడు సంవత్సరాలకు మాత్రమే లీజుకు ఇవ్వాల్సి ఉండగా, ఇక్కడికి కమిటీ సభ్యులు కేవలం నామమాత్రం గానే రుసుం పెంచి అప్రూవల్ ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వక్స్ బోర్డు భూములను ఆక్రమించుకుని శాశ్వత కట్టడాలు నిర్మించుకోవడానికి ఎవరు అనుమతి ఇచ్చారని కుద్దూస్, రఫీ ప్రశ్నించారు.



ఇందుకు తాసిల్దార్ ఏంవి కృష్ణారెడ్డి స్పందిస్తూ జిల్లా వాక్ఫ్ బోర్డ్ సీఈవో నుండి అన్యాక్రాంతం అయిన భూములను గుర్తించమని లెటర్ వచ్చిందని, వాక్ఫ్ బోర్డ్ కమిటీ, రెవెన్యూ, వాక్ఫ్ బోర్డ్ అధికారుల సహకారంతో తొందరలోనే అన్యాక్రాంతాలు గుర్తించి వాక్ఫ్ బోర్డ్ సీఈఓ కు వేదిక ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐ మల్లికార్జునరావు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు



## వాక్ఫ్ బోర్డ్ స్థలాలో శాశ్వత కట్టడాలు కట్టిన అన్యాక్రాంతం కిందకే వస్తుంది

### జిల్లా వాక్ఫ బోర్డ్ ఇన్స్పెక్టర్లు జుబేర్ ,అహమ్మద్ భాష

పొదిలి, మేజర్ న్యూస్ : వోక్స్ బోర్డ్ స్థలాల్లో శాశ్వత కట్టడాలు కట్టినా అన్యాక్రాంతకం క్రిందికే జిల్లా వక్స్ బోర్డ్ ఇన్స్పెక్టర్లు షేక్ జుబేర్ ,అహమ్మద్ భాషలు అన్నారు. వాక్ఫ్ బోర్డ్ స్థలాలో కమిటీ వారు తమ అనుచరులకు విలువైన స్థలాలు ఎటువంటి వేలం లేకుండా కట్టబెట్టి వాటిలో శాశ్వత కట్టడాలకు ప్రోత్సహిస్తూ, నామమాత్రపు అద్దెలను వసూలు చేస్తున్నారని టిడిపి పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దుస్ తో పాటు పలువురు ముస్లింలు జిల్లా వాక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్లు జుబేర్ అహ్మద్ బాషా లతోపాటు తహసీల్దార్ ఎంవి కృష్ణరెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళి అక్రమాలను చూపించారు. స్థానిక చిన్నబస్టాండ్ లో కాటా బ్రిడ్జి , వ్యాపార కాంప్లెక్స్, మస్జీద్ చుట్టుపక్కల వ్యాపార సముదాయలు, చావిడి దగ్గర శాశ్వత గృహాలు నిర్మించి సబ్ లేజ్ కు ఇస్తున్నారని నివేదించారు.అందుకు స్పందించిన వాక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్లు వోక్స్ బోర్డ్ భూముల్లో అన్యాక్రాంతంగా నిర్మించిన శాశ్వత కట్టడాలను గుర్తించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ముల్లా ఖయ్యూం, షేక్ రఫీ, ముస్లిం మైనార్టీ నాయకులు ఉన్నారు.

## ప్రశాంతంగా ఎస్ఎంసి ఎన్నికలు

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలో స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. గతంలో దేవవరం, తానాచింతల, లింగన్నపాలెం, చందలూరు గ్రామాల ఎస్.ఎం.సి ఎన్నికలు కోరం లేక వాయిదా పడ్డాయి. ఆ గ్రామాలలోని ఎస్.ఎం.సిలకు శనివారం ఎన్నికలు నిర్వహించగా, చైర్మన్, కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవవరం ఎస్.ఎం.సి చైర్మన్‌గా పిట్టం రమాదేవి, తానాచింతల స్కూల్ కమిటీ చైర్మన్‌గా అబ్బు చిన్న మల్లికార్జున్, లింగన్న పాలెం, చందలూరు విద్యా కమిటీ చైర్మన్‌లుగా జోగి ఏడు కొండలు, ఎర్రగుంట్ల మేరీని ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు మండల విద్యాశాఖ అధికారి రఘు రామయ్య తెలిపారు. నూతనంగా ఎన్నికైన ఎస్.ఎం.సి చైర్మన్‌లను ఆయా పాఠశాలల, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.





## వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి సురేష్



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నర్సింగోలు గ్రామం వైఎస్ఆర్సిపి నాయకులు చెన్నారెడ్డి మాల కొండయ్య కుమార్తె వివాహమునకు శనివారం మాజీ మంత్రి కొండేపి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ బాబు వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట గ్రామ వైసిపి నాయకులు పాడిబండ్ల వేణుగోపాల్, పి.నాగేశ్వరావు, మండల బీసీ సెల్ అధ్యక్షులు కుంచాల బ్రహ్మయ్య పాల్గొన్నారు.



## ఐఐఐ టి సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: భట్టిప్రోలు మండలం పెసర్లంక గ్రామంలోని శ్రీ దేవబక్తుని కోటయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శనివారం ఐఐఐటి సాధించిన నలుగురు విద్యార్థులకు అభినందన సభనిర్వహించారు. ప్రధానో పాధ్యాయులు మహ బూబ్ భాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో ప్రముఖ పారిశ్రామికవేత్త, ప్రముఖ తెలుగు దేశం పార్టీ నాయకులు వేములపల్లి రవి కిరణ్ పాల్గొని, ఐఐఐటి సాధించిన విద్యార్థులైన కంచర్ల రాహుల్,గొరిగిపూడి కీర్తన, తెనాలి స్టీవెన్ ఫాల్, జానపాటి హరిహర కుమార్ లకు ఒక్కొక్కరికి 10000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఉపాధ్యాయులకు,విద్యార్థులకు మెమోంటో దుశ్శలువలతో సత్కరించి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఉదయభాస్కరి,ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి,ఎంఈఓ ఎం దేవరాజ్,పెసర్లంక,పెదలంక సర్పంచ్ లు,గ్రామస్తులు పాల్గొన్నారు.

